
# సూర్య


18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 12 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

ముళ్లతంతిని పెకలించిన దృశ్యం



## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన భూమిలో

# ఒక్క పిల్లరు కూడా తొలగించలేని అధికారులు

◆ రైతుల పొలాలకు రక్షణగా ఉన్న ముళ్లతంతిని పెకలించిన అధికారులు

◆ వంగనంటున్న కోటీశ్వరుల పిల్లర్లు ◆ తూతూ మంత్రంగా ఆక్రమణల తొలగింపు

◆ అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీకి చెరువులో వేసి ఫోర్‌లేన్ సిమెంట్ రోడ్ తొలగింపునకు ధైర్యంచేయలేని అధికారులు

ఏదో మాకు మీ మీద ఫిర్యాదులు అందాయి కాబట్టి... మీరు ఆక్రమించిన ఆక్రమణలకు 'నిదానంగా సక్రమంగా చేసుకోండి అంటూ' అధికారగణం కేవలం ఆక్రమించిన గోడలో నిర్మించిన పెల్లలను తొలగించారు.. ఫిల్లర్లను తొలగించలేకపోయారు.

కొద్దిరోజులు ఆగాక మళ్లీ యధాస్థితిలో మీరు సాఫీగా నిర్మించుకోడంటూ ఫిల్లర్లను అలాగే ఉంచారు. అదేకోవలో రైతు తమ పంట పొలాలకు రక్షణగా నిర్మించుక్ను ముళ్లతంతిని కూకటివేళ్లతో సహా తొలగించారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** పైర్లు పెట్టి పదిమందికి అన్నం పెట్టే రైతన్నల విషయంలో అత్యంత కఠిన వైఖరి అవలంభిస్తున్న రాజంపేట తహసీల్దారు చెరువులు, కుంటలను కొట్టేసే కోటీశ్వరుల దగ్గరకు వచ్చేసరికి సాగిలపడి పోతున్నారు. ఇటీవల పోలి గ్రామ రైతులు పొలాలకు రక్షణగా ప్రభుత్వ స్థలంలో కట్టుకున్న ప్రహరీని, తీసుకున్న ముళ్లతంతిని కూకటివేళ్లతో సహా పెకలించారు. అంటే భూమిలో వేసిన పునాదులు కూడా జేసీబీతో పెకలించారు. అదే అన్నమాచార్య మిగతా 2లో



అన్నమాచార్య డీమ్డ్ యూనివర్సిటీ ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో ఫిల్లర్లను తొలగించకుండా అలానే ఉంచిన దృశ్యం



### ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా 160 మంది వృద్ధులకు

# కంటి ఆపరేషన్లు విజయవంతం

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలంలో గత ఆదివారం జరిగిన నేత్ర చికిత్స క్యాంపు ద్వారా 160 మందికి ఆపరేషన్ జరిగి వారి ని తిరిగి పుల్లంపేటకు పంపించిన సందర్భంగా కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్,రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కావరలక్ష్మి , వారి తనయుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి యోగక్షేమాలు తెలుసుకొని వరలక్ష్మి వారికి మధ్యాహ్నం భోజనం సంతృప్తిగా వడ్డించి వారికి ఆపరేషన్ ఎలా జరిగాయి, వసతి సౌకర్యాలు బాగా కల్పించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందులకు ఆపరేషన్ చేయించుకున్న వారందరూ మిగతా 2లో

# కొడుకును కాపాడేందుకు ప్రయత్నించిన కన్నతల్లి మృత్యుఒడిలోకి..!

-తామునమ్ముకున్న నేలపై తనువు చాలించిన రైతు కుటుంబం..! -విద్యుత్ షాక్ తో తల్లి కొడుకు దుర్మరణం..

-కొడుకు ను కాపాడుకోయి తల్లి విద్యుత్ షాక్ తో మృతి. -మోటర్ మురాయించడం మరమ్మతు చేస్తుండగా ఘటన..

-బి కోడూరు మండలంగుంతపల్లి గ్రామంలో విషాద ఛాయలు..



**బద్వేల్, మేజర్ న్యూస్:** కడప జిల్లా బి, కోడూరు మండలం గుంతపల్లి గ్రామంలో తాము నమ్ముకున్న నేలపై తనువు చాలించిన రైతు కుటుంబం. వివరాల్లోకి వెళితే బి కోడూరు మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన కూరాకు జయరాం రెడ్డి (48) తల్లిగురమ్మ (60) తమకు సంబంధించిన పొలములో నీరు నింపేందుకు మంగళవారం వెళ్ళగా విద్యుత్ షాక్ తగిలితల్లి కొడుకు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది బి కోడూరు మండలం.గుంతపల్లి గ్రామ సమీపాన ఉన్న తమ పొలానికి తెలుగు గంగకాలువలో ప్రవహించే నీటినీ మోటరు ద్వారా తమ పొలానికి నీరు పట్టేందుకు ప్రయత్నిస్తుండగా మోటరు ద్వారా నీరు రాకుండా మొరాయించడంతో రైతు కూరాకు జయరాం రెడ్డి నీటి మోటారును మరమ్మత్తు చేస్తున్న సమయంలో ఉన్నట్టుండి రైతు జయరాం రెడ్డికి విద్యుత్ షాక్ తగలడంతో తమ కుమారుడు విద్యుత్ శాఖ వల్ల ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన తల్లి గురమ్మ తన కొడుకును విద్యుత్ షాక్ నుంచి రక్షించుకునేందుకు తమ ప్రాణాన్ని లెక్కచేయకుండా కుమారుడిని కాపాడేందుకు చేసే ప్రయత్నంలో తల్లి గుర్రమ్మకు విద్యుత్ షాక్ తగలడంతో తల్లి కొడుకు ఇరువురు తమ పొలంలో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య కూతురు ఇద్దరు కుమారులు కలిగి ఉన్నారని ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో మీరు కుటుంబం మిగతా 2లో

### జాతీయ రహదారికి భూములు కోల్పోయే

# రైతులకు న్యాయం చేస్తాం

**-జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్**

**వేంపల్లె మేజర్ న్యూస్:** జాతీయ రహదారి నాలుగు లైన్లల రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం పంపిణీలో న్యాయం చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలోని వైఎస్ఆర్ సభా భవనంలో చాగలమర్రి – రాయచోటి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, స్థలాలు, పక్కా గృహాలు కోల్పోయే బాధితులతో జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ సమావేశం అయ్యారు. బాధితుల అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదిత్య సింగ్ అడిగి తెలుసుకున్నారు. నాలుగు లైన్లు రహదారిలో పంటలు పండే భూములు కోల్పతున్నామని కాబట్టి ఎకరాకు 3కోట్లు ఇవ్వాలని జెసిని బాధితులు, రైతులు కోరారు. వేంపల్లెలో భూములకు విలువ పెరగడంతో అధికంగా ధరలు ఉన్నాయాని దానికి తగ్గట్లు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చెప్పారు. తక్కువ ధర ఇవ్వడం వలన రైతులు చాలా నష్ట పోతారని కాబట్టి అధికారులు ఆలోచించాలని పలువురు రైతులు జెసి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జాతీయ రోడ్డులో భూములు, స్థలాలు, గృహాలు కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని జెసి రైతులకు చెప్పారు. రైతులు కోరే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. పరిహారం మిగతా 2లో



## భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు



**రామాపురం మేజర్ న్యూస్:** భార్యను అతి కిరాతకంగా హత్య చేసిన కేసులో భర్త దనుంజయకు ఐదవ అదనపు జిల్లా జడ్జి జీవిత ఖైదు రు 5000 జరిమానా విధించినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకెళ్తే మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ పాతపల్లి చెందిన ధనుంజయకు సంబేపల్లి మండలం కొత్తపల్లి కు చెందిన ఉడం భద్రయ్య తన పెద్ద కుమార్తె పెద్ద రెడ్డమ్మ ను వివాహం చేశారు. పెళ్లి సమయంలో కట్న కానుకలు కింద ఏడు తులాల బంగారు లక్ష రూపాయలు ఇచ్చి వివాహం చేశారు. ఇంకా అదనపు కట్నం కోసం తన కుమార్తె మానసికంగా శారీరకంగా వేధిస్తుండేవారిని 2017 ఫిబ్రవరి27 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తన అల్లుడు ధనుంజయ తన తమ్ముడు తో కలిసి తన కుమార్తె తల పైన కొట్టి హత్య చేసినట్లు ఫిర్యాదు చేశారు. అప్పటి పులివెందుల అడిషనల్ ఎస్పీ కే కే ఎన్ అమరాజన్ ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగింది. ఆ కేసులో ముద్దాయి ధనుంజయకు జీవిత ఖైదు విధిస్తూరు 5000 జరిమాన విధిస్తూ5వ అదనపు జిల్లా జడ్జి %ం% కృష్ణన్ కుట్టి తీర్పునిచ్చినట్లు ఆయన తెలిపారు. సరైన సమయంలో ముద్దాయిలను కోర్టు హాజరు పరిచిన కోర్టు కానిస్టేబుళ్లు ఆదినారాయణ శివప్రసాద్ లను ఉన్నతాధికారులు అభినందించినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయండి

### -జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి లక్ష్మీపతి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:**తంబళ్లపల్లె మండలం లోని సచివాలయ ఉద్యోగులు మారుమూల గ్రామాలలోని ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని అన్నమయ్య జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి లక్ష్మీపతి సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని కుక్క రాజు పల్లి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, సచివాలయ సిబ్బంది పనితీరు, సిటిజన్ బోర్డు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించడానికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేయాలని సూచించారు. సచివాలయ పరిధిలోని గ్రామాలలో తాగునీరు సమస్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా పారిశుధ్యం, వీధిలైట్లు, మౌలిక సదుపాయాలు కల్పనలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సిబ్బంది సకాలంలో హాజరై గ్రామాలలోని ప్రతి గడపను సందర్శించి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట కార్యదర్శి అనిత, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్వేజనా సేవా సమితి ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ





**పుల్లంపేట, మేజర్ న్యూస్:**
స్నేహానికన్న మిన్న । లోకాన లేదురా...
కడ దాక నీడ లాగ । నిను వీడి పోదురా...
నీ గుండెలో పూచేటిది । నీ శ్వాసగా...
అనే సినీ గేయాన్ని నిజం చేస్తూ...సర్వేజన సేవా సమితి, ఎన్.బోటిమీదపల్లి, లిపుల్లంపేట సభ్యులు వారి మిత్రులు దాదాపు 14 సంవత్సరాలనుండి ఓబులవారిపల్లి, పుల్లంపేట మండలాలలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కీ. శే. జనార్ధన్ యాదవ్ జ్ఞాపకార్థం విద్యా సామాగ్రి అందజేశారు. అలాగే ఈ సంవత్సరం కూడా పుల్లంపేట మరియు ఓబులవారిపల్లి మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థులందరికీ విద్యాసామాగ్రి పంపిణీ చేస్తూ గత సంవత్సరం పదో తరగతిలో ఎవరైతే మొదటి ద్వితీయ స్థానంలో నిలిచారో వారికి మండల విద్యాశాఖ అధికారి శ్రీ చక్రధర చేతులమీదుగా నగదు బహుమతి మరియు మెడల్ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా చక్రధర్ రాజు మాట్లాడుతూ సర్వేజన సేవాసమితి సభ్యులంతా కూడా చాలా మంచి పనులు చేస్తున్నారని ఇదేవిధంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగి విద్యాభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది. సర్వేజనా సేవా సమితి సభ్యులు ఈ సంవత్సరం సొంత గ్రామమైన ఎన్. బోటిమీదపల్లి పాఠశాలను సందర్శించి 20 ఓట్స్ వైర్లెస్ స్పీకర్‌ను అందచేయడమైనది. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచడమైనది. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, చంద్రశేఖర్ నాయుడు గారు,గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శిల్పకళ, రమణమూర్తి లు పాల్గొన్నారు.

## కొడుకును కాపాడేందుకు ప్రయత్నించిన కన్నతల్లి మృత్యుఒడిలోకి..!

**(మొదటి పేజీ తరువాయి)**వీధిన పడ్డాయని పలువురు స్థానికులు బాధను వ్యక్తంచేశారు. చుట్టు ప్రక్కలవారు విషయం తెలిసిన వెంటనే ఆ ప్రదేశంలోకి వెళ్ళగా తల్లి కొడుకులు ఇద్దరు వివిధ జీవులుగామృతి చెందిన దృశ్యాన్ని చూసిన కుటుంబీకులు ప్రజలు బంధువులు. వారునమ్ముకున్న నేలతల్లి వడిలోకి తల్లి కొడుకు మరణించడం చాలా బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొడుకును కాపాడుబోయి తల్లి కూడా మరణించడం. చాలా దురదృష్టకరమని పలువురు గ్రామస్తులు బాధను వ్యక్తం చేశారు. ఉదయం తల్లి కొడుకులు చిరునవ్వుతో మాట్లాడుకుంటూ తమ పొలానికి నీరు అందించాలని వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. ఒకే కుటుంబంలో తల్లి కొడుకు చనిపోవడంతో గుంతపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న బి కోడూరు ఎస్సై పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎల్ఐసి లో 3, 4 తరగతుల్లో నూతన నియామకాలు చేపట్టాలి

### -కే విశ్వనాథ , యూనియన్ ప్రధాన కార్యదర్శి

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:**ఎల్ఐసి లో కేవలం ఈ ఆర్థిక సంవత్సరం 9 నెలల లోనే 3,130 మంది క్లాస్ 3, 4 తరగతుల్లో సిబ్బంది తగ్గిందని, పాలసీదారులకు మెరుగైన సేవలందించేందుకు నూతన నియామకాలు తక్షణ అవసరమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాయచోటి డివిజన్ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూసంస్థలో నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదని, తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, బ్యాంకులలో, సాధారణ బీమా



రంగంలో, ఇతర రంగాలలో ఇచ్చినట్టుగా తమ సంఘానికి కూడా గుర్తింపు పునరుద్ధరించాలని అన్నారు. లేనిపక్షంలో, ఫిబ్రవరి 20 న గంటపాటు దేశవ్యాప్తంగా ఎల్ఐసి సిబ్బంది సమ్మె నిర్వహిస్తారని అన్నారు.పర్సనల్ మేనేజర్‌కు మెమోరాండం : అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్‌ను కలిసి మెమొరాండం సమర్పించింది.నూతన నియామకాలు, యూనియన్ గుర్తింపు అంశాలపై తమ ఆకాంక్షలను ఎల్ఐసి సీఈవోకు తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, సుధీకర్, వసుప్రద, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, పర్వీన్, రత్న కిషోర్, పద్మజ, లీలాలక్ష్మి, శ్రీనివాస కుమార్, రఘు, చిన్నయ్య, సాదక్, గౌస్, శ్రీనివాసులు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క పిల్లరు కూడా తొలగించలేని అధికారులు

**(మొదటి పేజీ తరువాయి)** డీమ్డ్ యూనివర్సిటీకి చెరువులో వేసిన ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డు జోలికి మాత్రం వెళ్లడం లేదు. ఒకటిన్నర ఎకరా విస్తీర్ణం కబ్జా చేశారని స్పష్టంగా చెబుతూ రెండు నోటీసులు ఇచ్చి కూడా నెల దాటిపోతోంది. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో సోమవారం ఆక్రమణల తొలగింపు పేరిట జేసీబీ తెచ్చి రోడ్డు జోలికి పోకుండా పక్కనున్న ప్రహరీని కొట్టేశారు. ఇక్కడ ఎంత జాగ్రత్త తీసుకున్నారంటే ప్రహరీకి ఉన్న పిల్లర్లలో ఏ ఒక్కటీ డ్యామేజ్ కాలేదు.



కనీసం వంగిపోలేదు.

## రైతులకు న్యాయం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**ఎవరూ నష్ట పోకుండా అధికంగా పరిహారం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. చాగలమర్రి - రాయచోటి జాతీయ 440 రహదారిలో వేంపల్లె మండలం వ్యాప్తంగా 127 మందికి చెందిన 42 ఎకరాలు వ్యవసాయ భూమి రోడ్డుకు సేకరించినట్లు చెప్పారు. ఎకరాకు 32 లక్షలు ఇస్తామని భూములు కోల్పోయే బాధితులకు చెప్పినట్లు ఆమె తెలిపారు. రోడ్డుకు సేకరించిన భూములకు కేటగిరిలుగా విభజించి పరిహారం ఇస్తామని చెప్పారు. స్థలాలకు, భూములకు, గృహాలకు ధరలను నిర్ణయించి త్వరితగతిన అవార్డును ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. గతంలో కూడ రెండు సార్లు లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ భూములను కబ్జా చేశారని వాటిపై దృష్టి పెట్టాలని జెసికి విలేకరులు కోరగా కజ్జాకు గురైన భూములపై దృష్టి పెట్టాలని జిల్లాలోని ఆర్డీవోలకు ఇప్పటికే ఆదేశాలు కూడ ఇచ్చినట్లు ఆమె చెప్పారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు కూడ తీసుకొని భూములను వెనక్కి తీసుకోవడం జరుగుతుందని జెసి చెప్పారు. రెవెన్యూ సిబ్బంది కూడ కజ్జాకు గుర్కెన భూములను పరిశీలించాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, ఆర్ఐ లోకేష్, విఆర్ఓలు, రైతులు బాధితులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్లు విజయవంతం

**(మొదటి పేజీ తరువాయి)**వసతులు చాలా బాగా కల్పించారని ఆపరేషన్ మీద ప్రత్యేక శ్రద్ధలు చూపించి బాగా చేశారని మేమందరము ముక్కా రూపనంద రెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని, అలాగే అరవింద ఆసుపత్రి వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పుల్లంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి పోలీ జగదీశ్వర్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, దాసరి రాజు వాణి శంకర్,భీముశేఖర్ రెడ్డి వెంకటసుబ్బయ్య యాదవ్, పోలు ప్రేమ కుమార్, వర్ధన గారి ప్రసాద్, కుప్పాల మల్లి, కొండేటి చెంగయ్య, జీ.కే సుబ్బారెడ్డి సింగమాల రెడ్డయ్య రెడ్డి మరియు యన్.డి.ఏ కూటమి



నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాత మున్సిపాలిటీలో వాటర్ ట్యాంక్ నిర్మించాలి

### -ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకస్ డిమాండ్

**రాయచోటి రూరల్ ,మేజర్ న్యూస్:**ప్రజలకు తాగునీటి సరఫరా అందించాలనే ఉద్దేశంతో అప్పటి రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే మహాల్ హబీబుల్లా 1972లో అప్పటి గ్రామ పంచాయతీ ప్రస్తుత పాత మున్సిపాలిటీ స్థలంలో వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకస్ గుర్తుచేశారు.మంగళవారం పట్టణంలోని పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 వరకు ప్రజలకు ఉచిత నీటి సరఫరా అందించిన నీళ్ల ట్యాంక్ కాలక్రమేణా దెబ్బ తినడంతో గత ప్రభుత్వం ట్యాంక్ తొలగించి నిర్మించడం మరిచిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ట్యాంక్ లేని కారణంగా ఆ ప్రాంత ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థ మెరుగు పరచుటకు పాత మున్సిపాలిటీలో తొలగించిన నీళ్ల ట్యాంక్ నీ అదే స్థలంలోనే 15 లక్షల లీటర్ల కెపాసిటీ గల అతిపెద్ద నీళ్ల కొత్త ట్యాంక్ నిర్మించి కొత్తపల్లి, అలీమాబాద్ వీధి, బేతలకాలనీ, కుమ్మర మిట్ట




ప్రాంతాన్ని 24 గంటలు పుష్కలంగా నీటి సరఫరా చేయాలని కూటమి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అల్లాబకష్ మాట్లాడుతూ నీళ్ల ట్యాంక్ నిర్మాణం చేపట్టే విషయంలో పబ్లిక్ అండ్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కూడా తగు శ్రద్ధ వహించి వాటర్ ట్యాంక్ నిర్మాణం వెంటనే చేపట్టి 25 వేల మంది ప్రజలకు మంచి నీటి సరఫరా అందించుటకు సహకరిం చాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ సెక్రెటరీ తాజుద్దీన్, మాజీ మండల అధ్యక్షుడు ఆఫీజుల్లా, షేక్ రఫీక్ పాల్గొన్నారు.

# ఇనప పైపులు అమర్చి చెరువుకు శాశ్వత నీటిని అందించండి

ఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరి గంగిరెడ్డి



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామిబ్రహ్మోత్సవాలుసమీపిస్తున్న తరుణంలో ఆలయంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పర్య వేక్షించుట నిమిత్తం మంగళవారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఒంటిమిట్ట ఆలయానికి రావడం జరి గింది. ఈ తరుణంలో ఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరి. గంగిరెడ్డి ఆయనను కలిసి చెరువు అభివృద్ధిపై చర్చించి నివేదికను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జెఈఓ తో మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో సిమెంటు పైపుల ద్వారా సోమశిల వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువులో నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించి ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నీటి వరవడి తట్టుకోలేక తరచూ పగిలిపోవడం జరుగుతుందని దీంతో ఒంటిమిట్ట చెరువులో సోమశిల వెనుక జలాలను నింపేందుకు అవకాశం లేకుండా పోతుందని కావున టీటీడీ వారు చొరవ తీసుకొని సిమెంటు పైపులకు బదులుగా ఇనుప పైపులను అమర్చి వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువులో నింపాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వము ఇనుప పైపులను అమర్చేందుకు సర్వే చేయడం జరిగిందని 300 మీటర్ల మేర ఇనుప పైపులు ఏర్పాటు చేసేందుకు అందుకు మొత్తంగా 10కోట్ల 20 లక్షల రూపా యలు డబ్బు అవసరం పడుతుందని తమ సర్వేలో రాయడం జరిగిందన్నారు. ప్రస్తుతము ప్రభుత్వంలో నిధులు తక్కువగా ఉన్నందువల్ల ఇనప పైపులు బిగించేందుకు సమయం పడుతుందని ఎండాకాలం సమీపిస్తోందని బ్యాక్ వాటర్ నీటిమట్టం తగ్గే అవకాశం ఉందన్నారు. కావున టీటీడీ వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇనప పైపులు అమర్చి చెరువులో నీరు నింపవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా ఆలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం విహరించేందుకు చెరువులో బోటింగ్ ఏర్పాటుచేయవలసిందిగానివేదికలో తెలియజేశారు. అనంతరం టిటిడి జెఈఓ వీరబ్రహ్మం స్పందించి తమ పై అధికారులతో చర్చించి ఇనుప పైపులను ఏర్పాటు చేసి సోమశిల వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువులో నిలువ ఉంచేందుకు కృషి చేస్తానని ప్రత్యేక దృష్టి పెడతానని తెలియజేయడం జరిగింది.

# నేరాలు,అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపండి

– రూరల్ సీఐ సత్యనారాయణ ఆదేశం




**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లె పోలీస్ స్టేషనును మంగళవారం మదనపల్లె సిఐ సత్యనారాయణ మంగళవారం పరిశీలిం చారు. స్టేషన్ పరిధిలోనే పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించి,వారికి పలు సూచనలు అందించడం జరిగింది.అనంతరం పైఅధికారులు ఆదేశాల మేరకు మండల పరిధిలోని పోలీస్ స్టేషనుకు వచ్చే అర్జీదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని వారిచ్చిన ఫిర్యాదులపై క్షుణ్ణంగా పరిశీలించి తగు న్యాయం చేయాలని ఆడపిల్లలను స్త్రీలను సాయంకాలం ఆరు గంటల తర్వాత పోలీస్ స్టేషనుకు పిలవరాదని ఆయన కోరారు.అనంతరం మండల పరిధిలోని జరుగుతున్న కరెంటు కేబులు దొంగతనాలపై ప్రత్యేక టీమును ఏర్పాటు చేసి చుట్టుపక్కల మదనపల్లి, చౌడేపల్లి,పీలేరు,వాల్మీకిపురం పరిసర పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందిస్తూ పలు దొంగతనాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచుతామని తెలిపారు. అదే విధంగా మండలంలో నేరాలు, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ప్రజలు పోలీసులకుసహకరించినేరాలు నియంత్రణకుకృషిచేయాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిప్పేస్వామి హెడ్ కానిస్టేబుల్ రమేష్, చక్రవర్తి, నవయుగనాథ్ సిబ్బంది శివ,హరి, రాజేష్,రెడ్డిబాషా,రెడ్డి శేఖర, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 12 నుండి 16వరకు సీటీఎం శ్రీనలవీర గంగా భవాని జాతర


– జయప్రదం చేయాలని ఎంపీపీ ఇ.రెడ్డెమ్మ,సర్పంచ్ ఆనంద పార్థసారథి పిలుపు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,చిన్నతిప్పసముద్రం (సి.టి.యం)లో వెలసిన శ్రీనలవీర గంగా భవాని అమ్మవారి జాతర ఈ నెల 12వ తేది అనగా (బుధవారం) నుండి 16 వతేది (ఆదివారం) వరకు జరుగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.జాతరకు నియోజక వర్గం,మండలం,గ్రామప్రజలుపెద్దసంఖ్యలో తరలిరావాలని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపా కటాక్షానికి పాత్రులు కావాలని ఎంపిపి ఇ.రెడ్డెమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగుచంద్ర, సి.టి.యం సర్పంచ్‌సగినాల ఆనంద పార్థసారథి, రైల్వేక్రాస్ రోడ్డుసర్పంచ్‌బండపల్లిఈశ్వరమ్మలుపిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ జాతరలో భాగంగా 12వ తేదీ బుధవారము ఉదయం మూలవిరాట్టుకు పంచామృ తాభిషేకం, రాత్రిఅమ్మవారిఆలయప్రవేశం,స్వస్తి పుణ్యఃవచనము,జాగరణ,గురువారముసిద్ధుల భుక్తి, అమ్మవారి ఊరేగింపు,శుక్రవారముసిళ్ళు,రాత్రి తిరుణాల, అమ్మవారి ఊరేగింపు,శనివారము పగలు తిరుణాల, కళ్ళిపాటు అమ్మవారి ఊరేగింపు,16 ఆదివారము దోపు తిరుణాల భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అలాగే 16వ తేది నుండి ఎద్దుల పరుష ప్రారంభ మవుతుంది. కావునపెద్దఎత్తునభక్తాదులందరూఅమ్మవారి జాతరకు తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి ,శ్రీనలవీర గంగాభవాని అమ్మవారి అను గ్రహం పొందాలని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపిలో యువ నాయకుడు ప్రవీణ్ రాయల్ పనితీరు భేష్

– పుట్టినరోజు వేళ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో ప్రవీణ్ రాయల్ చురుకైన యువ నాయకుడు అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.ప్రవీణ్ రాయల్ పుట్టినరోజుని పురస్కరించుకొని మంగళ వారం టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రాజకీయాలను శాసించే శక్తి ఒక యువతకు మాత్రమే ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు.ప్రవీణ్ రాయల్ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో ప్రవీణ్ రాయల్ తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు అలంకరిం చాలని, మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనం తరంప్రవీణ్ రాయల్ మాట్లాడుతూ ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పార్టీ నాయ కుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనం దంగాఉందన్నారు. ఎమ్మెల్యేనియోజకవర్గం అభివృద్ధికినిరంతరం పని చేస్తూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని,అటువంటి నాయకుడి సారధ్యంలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో నాగూర్ వలి,బొమ్మిశెట్టి పురు షోత్తం,సూదిళ్ల సుధాకర్,నవీన్ చౌదరి,కత్తి లక్ష్మన్న,చుక్కా విజయకుమార్,జెసిబి వేణు,జి.వి.నాయుడు,నందిని రాయల్ పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన స్వామి ఆరాధన మహోత్సవములు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** భాకరాపేట మజరా శివునిపల్లె రోడ్డు ఎదురుగా వెలసియున్న శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన స్వామి వారి 23 వ ఆరాధన మహోత్సవములు మాఘమాస బహుళ పాడ్యమి 12,13వ తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులుతెలిపారు.బుదవారంఅశ్వర్థ నారాయణస్వామికళ్యాణం,గురువారం ఉదయం పూజాకార్యక్రమాలు,అన్న సం తర్పణ,చెక్క భజన, ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించు కుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు

# కూలీలకు వంద రోజులు పని కల్పించాలి



నల్లగుట్ట పల్లి గ్రామంలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న అన్నమయ్య జిల్లా పిడి వెంకటరత్నం

**రామాపురం మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు వంద రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని అన్నమయ్య జిల్లా ఉపాధి పిడి వెంకట రత్నం అన్నారు. మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామంలో ఉపాధి పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగుట్ట పల్లి గ్రామంలో 64 మంది కూలీలు పనిచేస్తున్నారు. నాణ్యతగా ఉపాధి పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో 58 వేల మంది కూలీలు పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు 38 వేల ఎకరాల్లో పండ్ల తోటలను 2024-25 సంవత్సరములో పెంచుతున్నారన్నారు ఇంకా ఎవరైనా అర్హులైన రైతులు ఉంటే పండ్లతోటలను పెంచుకోవచ్చు అన్నారు. ఉపాధి పనులు కావలసిన కూలీలకు పనులు కల్పిస్తామన్నారు. కూలీలు వలసలు వెళ్లకుండా ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. రైతు తమ పొలాల్లో పారమ్ పండ్ పనులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పెంచలయ్య ఈసి శివయ్య. టి ఏ లు ఉపాది సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవపై అవగాహన కార్యక్రమం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాది వినయ్ కుమార్

**నందలూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ సూచనల మేరకు, జిల్లా లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి ఆదేశాలు అనుసా రం నందలూరు మండల జూనియర్ సివిల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయ మూర్తి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ భార్గవి ఆదేశాల మేరకు మండల ప్యానెల్ న్యాయవాది వంపన వినయ కుమార్ మండలంలోని ఇసుక పల్లి, కుమ్మర పల్లి, అరవపల్లి గ్రామాలలో ఇంటింటికీసంచరించి ప్రజలకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం కలిగే నష్టాలు ప్రజలకు తెలియజేస్తూ బుద్ధి మాంద్యం గల పిల్లలకు కావలసిన చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పేద ప్రజలకు ఉచిత న్యాయ సేవలు కోర్టు నుంచి పొందేహక్కుఉందనివాటినిప్రజలుఉపయోగించు కొవాలని తెలియజేశారు. కార్యక్రమంలోపారాలీగల్‌వాలంటీర్‌గోపీనాథ్‌యాదవ్ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల నిబంధనలు వాహనదారులు పాటించాల్సిందే

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో వాహనదారులు తప్పక పోలీసుల నిబంధనలను పాటించాల్సిందేనని రైల్వే కోడూరు ఎస్సై నవీన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాలు,రాజంపేట ఏఎస్‌పి ,కోడూరు సిఐ ఆదేశాల ప్రకారం వాహనాలను తనిఖీ చేస్తున్నామని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక వాడాలని వాహనదారులు సంబంధిత లైసెన్సు తదితర పత్రాలను దగ్గరఉంచుకోవాలనిఅన్నారు. ఆర్‌ఎస్ రోడ్డులో కొంతమంది ఆకతాయిలు అతివేగంగా వాహనాలను నడుపుతూ పాదాచారులకు ఇక్కట్లను గురి చేస్తున్నారనిఅటువంటివారిపైకఠినచర్యలుఉంటాయని అన్నారు. అదే విధంగా మైనర్లువాహనాలనునడపరాదని అటువంటి వారిపై చర్యలు తల్లిదండ్రులపై ఉంటాయని ఎస్‌ఐ నవీన్ బాబు హెచ్చరించారు. ప్రతి ఒక వాహన దారుడు మద్యము జోలికి వెళ్లకుండా ఉండాలని ఆయన సూచించారు.



## రైతులు తమ భూముల యూనిక్ ఐడి కోసం వివరాలు నమోదు చేసుకోండి



**రామాపురం మేజర్‌న్యూస్:** రైతులు తమభూముల యూనిక్ ఐడి నమోదు కోసం భూమి యొక్క పట్టాదారు పాసుబుక్ లేదా వన్ బి రైతు ఆధార్ కార్డు సంబంధిత లింకు ఉన్న ఫోన్ నెంబర్ రైతు సేవ కేంద్రంలో నమోదుచేయించు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్ట పల్లి రైతుసేవ కేంద్రంను మంగళ వారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు ( యూనిక్ ఐడి ) ఆధార్ కార్డ్ తరహాలో ఇస్తుందన్నారు. సొంత భూములు గల రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న వివిధ పథకాలు రాయితీలు పిఎం కిసాన్ ఎరువుల రాయితీలు పెట్టుబడి రాయితీలు పంటల రుణాలు వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సేవలు పొందాలంటే రైతు ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరి నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ నమోదు కార్యక్రమం గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలలో నమోదు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై నాగమణి ఏ ఈ ఓ కవిత రైతుకే సేవ కేంద్రం సిబ్బంది లక్ష్మీదేవి రైతులు పాల్గొన్నారు.



## రాయల్ సేవ సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రాయల్ సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టిక ఆహారం అంద జేయడం జరిగిందని సేవా సమితి అధ్యక్షుడు శ్రీనివాస రాయల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందివ్వడం అనేది చాలా ప్రతిష్టాత్మకంగా చేస్తున్న కార్యక్రమం అని ఆయన అన్నారు . గర్భిణీలు . ప్రతి నెల మండలంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకుని డాక్టర్ల సూచనలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శరత్ కమల్, వైద్యులు కార్తీక్ రాయల సేవా సమితి సభ్యులు గంధం గంగాధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బీఎస్సీ కంప్యూటర్స్‌లో సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనం

### – ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల 1, 3, 5 సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలను విడుదల చేయగా అందులో రైల్వేకోడూరు మండలానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు బిఎస్సీ కంప్యూటర్స్ నందు విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ కంప్యూటర్స్ నందు పోలి పల్లవి, పోతురాజు ప్రత్యూష, పోతురాజు పూజిత 10/10 జిపిఏ, షేక్ ఆయేషా షేక్ మునీరా 10/10 జిపిఏ సాధించగా బీకాం కంప్యూటర్స్ నందు గాదంశెట్టి మౌనిష, పలిగల జశ్వంత్ 10/10 జిపిఏ సాధించియూనివర్సిటీమొదటిర్యాంకులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా బీఎస్సీ బాటనీ నందు షేక్ రబియా, 9.75, షేక్ నజీమ్ 9.70, జాస్మిన్ 9.5, జి లక్ష్మీ ప్రసన్న 9.50 మార్కులు సాధించినట్లు ఆయన తెలియజేశారు. 9 జిపిఏ అంటే పైన మార్కులు సాధించిన మా కళాశాల విద్యార్థులు 99 మంది కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. 92 శాతం ఉత్తమ ఫలితాలు సాధించామని వారు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాలడైరెక్టర్‌పిశ్రీనివాసులు,ఎస్ఎన్ శ్రీనివాసులు, కంచిరాజు చెంగల్ రాజు, యు అనిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు

## బీసీలకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం

### – సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 34% రిజర్వేషన్లు మరియు బీసీ కార్పొరేషనుకు 34 వేల కోట్లు నిధులను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ములకల చెరువు తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు ఇంఛార్జీ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో బీసీ నాయకులు మరియు కార్యకర్తలు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జయహో బీసీ కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు ప్రత్యేకతను సృష్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దేనని బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో బీసీలకు అన్యాయం జరిగిందని 34% ఉన్న రిజర్వేషన్లని తగ్గించినందుకు వారి ఉపాధి ఉద్యోగాలను కోల్పోవడం జరిగిందని,కానీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి 34% రిజర్వేషన్ను తిరిగి ఇవ్వడం జరిగిందని దీనివల్ల ఉపాధి కల్పించే అవకాశాలు ఏర్పడతాయని బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్అధికారప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌కె.వి.రమణ,మాజీ సర్పంచ్ఎర్రగుడి సురేష్, మాజీఎంపీటీసీ రవిచంద్ర, ఎంపీటీసీశ్రీని వాసులు రెడ్డి,మాజీఎంపీటీసీశేషారెడ్డి,మొటుకు శివ, దేరం గులనారాయణ, మునిస్వామి, శ్రీనివా సులు, పవన్ కుమార్,గంగాదేవి, బాల కృష్ణారెడ్డి, ఎండి మస్తాన్, ప్రభాకర్,బజంత్రీరామానుజులు, నరసింహులు, రాఘవరెడ్డి,గోపాల్‌రాజు, మోహన్ రెడ్డి,బాల కృష్ణారెడ్డి, వాసుశివ ,నారాయణ, రామచంద్ర, నరసింహులు, ప్రభాకర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## అన్వేషణ 24-25లో మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### – ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) విద్యార్థులు హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్,ఖైరతాబాదులో జరిగిన స్థిరమైన జీవనం కోసం ఆవిష్కరణ పరిష్కారాలు అనే థీమ్‌పై కేంద్రీకృతమైన వినూత్న కార్యక్రమం అన్వేషణ 2024-25లో తమ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్సు విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.భాస్కర్ సహాయ, సహకారంతో విద్యార్థులు చేసిన ప్రాజెక్టులకు ప్రశంసలు అందుకున్నట్లు ఆయన తెలిపారు. బి.టెక్ రెండవ మూడవ సంవత్సరము కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డేటా సైన్స్ చదవుతున్న సి.బాలాజీ, శివారెడ్డిలు రెస్యూమ్ ర్యాంకర్ ప్రాజెక్టుకు,టి.గోకుల్ మరియు చైతన్యలు అడ్వాన్స్ ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టంలకు ప్రశంసా పత్రాలను అందజేశాన్నారు. ఆవిష్కరణ, సృజ నాత్మకత స్థిరత్వాన్ని ప్రేరేపిం చడానికి ప్రోత్సహించడానికి నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో తమ విద్యార్థులతోపాటు అంగళ్ళు జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు బి.భాస్కరకు ప్రశంసా అవార్డును అందజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను గైడ్‌ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రచారంలో పాల్గొన్న కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి విస్తృతంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్రవర్మతో సోమిరెడ్డితో పలు నాయకులుతో కలిసి జోరుగా ప్రచారంనిర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి ,ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్న ముక్కా రూపానంద రెడ్డి ,నాయకులు ప్రతి ఒక్కరికీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరిన ముక్కా రూపానంద రెడ్డి,అనంతరం ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు వివరించి,బాపట్ల టౌన్ 32 వార్డునందువిస్తృతంగాపట్టభద్రులుఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి , ఈ కార్యక్రమంలో బాపట్ల కుటమి నాయుకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లి గ్రామం నందు అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి , అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో మరియు గ్రామస్తులతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు. మహిళలు,పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### – డీఎల్డీఓ అమరనాథ్ రెడ్డి సూచనలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి డివిజనల్ అభివృద్ధి శాఖాధికారి అమరనాథ్ తెలిపారు. మంగళవారం మదనపల్లె మండలం,పోతబోలు పంచాయతీలోనిసచివాలయాన్ని డిఎల్డీఓ అమరనాథ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తూ కాలయాపన చేయకుండా పరిష్కరించాలన్నారు. విధుల్లోఅలసత్వం,నిర్లక్ష్యంవహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో తాజ్ మస్రూర్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



సూర్య www.suryaa.com

బుధవారం
12 ఫిబ్రవరి 2025

# ఘనంగా ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

## వేడుకగా అంకురార్పణ మహోత్సవం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: భారతదేశంలో మధ్య రంగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ నేతృత్వంలో అర్చక బృందం శశిధర్, నాగపనీంద్ర, రాజసింహ శర్మల ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హెూమాలను నిర్వహించి కలశాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ధ్వజా రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులను శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూలంగల్ల సర్కిల్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ,15వ తేదీన గరుడ వాహన సేవ,16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, 17వ తేదీన బ్రహ్మరథోత్సవ (తేరు) కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఉత్సవాలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్లో ప్రతిరోజు నాటకాలు, డ్రామాలు, దేవతా మూర్తుల వేషధారణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, పాలకమండలి సభ్యులు దశరథ రామిరెడ్డి, కాంబోజి మల్లికార్జున ,మేడం దినేష్ కుమార్, పట్టాభి రామయ్య బత్తిన శంకర్, ఆలయ సిబ్బంది పురుషోత్తం ,విజయ్, రవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### సూర్యప్రభ -చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరంగడు.

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సూర్యప్రభ వాహనంపై సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై పులివెందుల పురవీధుల్లో శ్రీ రంగనాథస్వామి ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామివారు పట్టణంలో విహరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రమాదాలు : సిపిఎం

## సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :పోరుమామిళ్ల - మైదుకూరు ప్రధాన రహదారి మరమ్మత్తుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతూ అనేకమంది ప్రాణాలు కోల్పోతూ, గాయలపాలు అవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఎద్దోడుగు కణం దగ్గర బ్రిడ్జి కోసం తీసిన గుంతలో ఒక వ్యక్తి ప్రమాదనికి గురైన ప్రాంతాన్ని వారు పరిశీలించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దోడుగు కణం దగ్గర బ్రిడ్జి నిర్మాణం కోసం గుంతలు తీసి అక్కడ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తురని ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చేయాల్సి వస్తుందాన్నారు. ఈమధ్య కాలంలోనే లారి ప్రమాదనికి గురై డ్రైవర్ కూడా చనిపోవడం జరిగిందన్నారు. ఈ రహదారిలో నిత్యం ప్రమాదలు జరుగుతున్నా కాంట్రాక్టర్ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఈ రహదారిలో ప్రమాదనికి గురై గాయాలపాలైన వారికి అయ్యే పూర్తి మెడికల్ ఖర్చులు కాంట్రాక్టర్ బరాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవింద్, అరవింద్, దేవ, ప్రదీప్, రవి, వీర లు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర చైన్ స్నాకర్స్ దొంగలు అరెస్ట్

## దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎస్ఐ చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ఇటీవల కాలంలో బ్రహ్మంగారిమఠం లోని జగనన్న కాలనీ సమీపంలో నివాసముంటున్న మండ్ల నాగమ్మ అనే వివాహిత మెడలో బంగారు గొలుసు అపహరించిన అంతర్రాష్ట్ర చైన్ స్నాకర్స్ దొంగలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టాడు ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం నాడు ఉదయం 9 గంటల సమయంలో నాగమ్మ అనే మహిళ ఆటో కోసం ఎదురుచూస్తూ ఉండగా ఆమెను చిరునామా అడిగి మాట్లాడుతున్నట్లు ఆమె మెడలో బంగారు గొలుసు సరుడును లాక్కెళ్ళిన అంతర్రాష్ట్ర దొంగలను ఎత్తుకెళ్లగా బాధితురాలి ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రిక్కీ నిర్వహించి నేడు అనుమానిత వాహనాలను నంది పల్లె రేకలకుంట సమీపంలో తనిఖీ చేయగా మాకు అందిన సమాచారం మేరకు అటుగా వచ్చిన అంతర్రాష్ట్ర దొంగలైన మల్లెల భరత్ కుమార్ వయసు 29 సంవత్సరాలు,కావడి రాజ అను వారిని పట్టుకోవడం జరిగిందని వీరి వద్ద నుండి 7 తులాల బంగారు దొంగతనానికి ఉపయోగించిన బైక్ హైదరాబాదు ప్రాంతంలో దొంగలించిన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని వీరు నిత్యం అనేక దొంగతనాలకు పాల్పడుతూ ఒంటరిగా ఉన్న మహిళలను ఆసరాగా చేసుకుని వారి మెడలో బంగారు ఆభరణాలను దోచుకుని జల్సాలకు అలవాటు పడ్డారని వీరిపైన 19 బైక్ అపహరణ కేసులు చైనా కేసులు ఏడు హౌస్ కేసులు ప్రొద్దుటూరు ధర్మవరం హైదరాబాద్ పటంలో ఉన్నాయని ఆయన తెలిపారు ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠం ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తిగా వేసవికాలం వస్తున్న సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండల ప్రజలు ఆరుబయట,ఇంటి పైన నిద్రించే సమయంలో మీరు అప్రమత్తంగా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని ఎవరైనా కొత్త వ్యక్తులు మీ ఇంటి సమీపంలో సంచరిస్తున్న అనుమానితులుగా ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ముందస్తు హెచ్చరికగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గుర్రప్ప సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి సహకారం

## భారతి సిమెంట్ పరిశ్రమ మేనేజర్ సాయి రమేష్



కమలాపురం, మేజర్‌న్యూస్ : వ్యాపారంతో పాటు గ్రామాల అభివృద్ధి కూడా భారతి సిమెంట్ తరపున, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి భారతి సిమెంట్ పరిశ్రమ మేనేజర్ సాయి రమేష్ తెలిపారు. మంగళవారం కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు నగర పంచాయతీ పరిధిలోని 14వ వార్డులో ఉన్న అంగన్వాడి కేంద్రం రూపురేఖలను మార్చి పునర్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ భారతి సిమెంట్ పరిశ్రమ తరపున వ్యాపారంతో పాటు అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నామని ఏ గ్రామానికి ఏ అవసరం వచ్చినా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సిమెంట్ పరిశ్రమ తరపున గ్రామాల అభివృద్ధి కోసం కొంత నిధులు వెచ్చిస్తున్నామని ఆ నిధులతో గ్రామాలలో పట్టణాలలో పాఠశాలల అభివృద్ధికి సదుపాయంలేని 6 అంగన్వాడి కేంద్రాలను గుర్తించి వాటిలో రెండు అంగన్వాడి కేంద్రాలకు రూపురేఖలు పునః ప్రారంభించామని భారతి సిమెంట్స్ మేనేజర్ భార్గవరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, సిడిపిఓ సుజామణి, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు చేసిన ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి.




కమలాపురం, మేజర్‌న్యూస్ : ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఆర్భీకెలలో ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎర్రగుడిపాడు, పందిళ్ళపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇస్తుందన్నారు . ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు వారి పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ లేదా 1బి అడంగల్, ఆధార్ జిరాక్స్ మరియు ఆధార్ నెంబర్ కు లింకు అయిన ఫోను తీసుకుని రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బంది ని కలిసి నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఫార్మర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో కొర్ర పంటను పరిశీలించి, ఎరువుల యాజమాన్యం సస్యరక్షణను గూర్చి వివరించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సతీష్ రైతులు పాల్గొన్నారు.

# అర్చకుని పై దాడి అమానుషం

**అఖిలభారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ.**



వేంపల్లి, మేజర్‌న్యూస్: సమాజ హితమే ధ్యేయంగా సనాతన ధర్మమే ఊపిరిగా పనిచేస్తున్న అర్చకులపై దాడి చేయడం అమానుషమని అఖిల భారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ అన్నారు. ఈ మేరకు స్థానిక వాసవి కళ్యాణ మండపం లో హిందూ సంఘాలు తో కలిసి మూతలకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ  తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం చిలకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి ని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ఈ దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడడమే ధ్యేయంగా పనిచేస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను సమాజంలోనికి తీసుకు వెళ్తున్న అర్చకులను అసభ్య పదజాలంతో దూషించి దాడి చేసిన రామరాజ్యం వ్యవస్థాపకులు వీర రాఘవరెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని అతనిని అరెస్టు చేయాలని అన్నారు. సమాజంలో ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు ఇలాగే చూస్తూ ఉంటే మన సంస్కృతి మీద ధర్మం మీద దాడి జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు ఇటువంటి సంఘటనలను యావత్తు హిందువులు ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు ఆంధ్రప్రదేశ్లో హిందువులను ఏకం చేస్తూ నిర్వహించిన హైందవ శంఖారావం విజయవంతమైనప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రసాద్ శర్మ, మురళి భాజపాజిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, బీజేపీ నాయకులు దొంతు సుమన్, రంగారెడ్డి,కుమార్, సునీల్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, చరణ్, సురేష్ శివ, విహెచ్‌పి నాయకులు అంజన్ కుమార్,సుబ్బారావు, చందు, వినోద్,మహేష్ గంగిరెడ్డి సుబ్బారావు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్‌ను త్వరగా ప్రారంభించాలి

**కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి**



వేంపల్లి మేజర్ న్యూస్:రైతు బజార్ ను త్వరగా వినియోగం లోకి తీసుకురావాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళ వారం వేంపల్లి రైతు బజార్ ను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అటు రైతులకు,ఇటు కొనుగోలు దారులకు ఉభయ తారకంగా వుంటుందన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 20 లక్షల రూపాయలతో వేంపల్లి లో రైతు బజార్ ను సర్వాంగ సుందరంగా నిర్మించిందన్నారు. 8 రూములు,44 స్టాళ్లు వున్నాయి ప్రజలకు,రైతులకు అందుబాటులో వుంది ఒకటిన్నర సంవత్సరం క్రిందటే నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మార్కెటింగ్ శాఖ, పంచాయితీ శాఖల మధ్య సమన్వయం లేని కారణంగా ఇప్పటివరకు వినియోగం లోకి రాలేదన్నారు. ఇలాగే కొనసాగితే నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకుంటాయను ప్రస్తుతం రైతులు,కాయగూరలు,ఆకు కూరలు ,పండ్లు అమ్ముకునేవారు రోడ్ల ప్రక్కన ఎండకు ,వానకు తడుస్తూ,దుమ్ము ధూళితో అపరిశుభ్ర వాతావరణంలో అమ్ముతున్నారు.జిల్లా అధికార యంత్రాంగం,రాష్ట్ర ప్రభుత్వం ఈ రైతు బజార్ ను త్వరగా వినియోగం లోకి తీసుకురావాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమా నాగ రాజా, వెంకటేష్, మహబూబ్ భాషా,బద్రి నాథ్,నాగరాజు,అయిచర్ రమణ,వినయ్,సిబ్బంది రుచితా రెడ్డి,సుకూర్,దీవెనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద విద్యార్థి ప్రతిభ



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో జూనియర్ లెవెల్ – 3 విభాగంలో తృతీయ స్థానం సాధించిన శ్రీ వివేకానంద విద్యార్థి విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో 09-02 -2025 ఆదివారం రోజున విజయ వాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీ పరీక్షలలో శ్రీ వివేకానంద హై స్కూల్, సింహాద్రిపురం 4వ తరగతి విద్యార్థి ఏ. జితేంద్ర రాయల్, జూనియర్ లెవెల్ -3 విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి,మొమెంటో, సర్టిఫికెట్ ను సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. ఖా దర్ వలి, డైరెక్టర్ కె.జాఫర్, హెడ్ మిస్ట్రెస్ కె.షహనాజ్ బేగం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# ఉపాధి హామీలలో కూలీలను పెంచాలి


**ఎంపీడీవో పరిశీలన**



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పనులను కోవరం గుట్టపల్లిలో పరిశీలించి ఎక్కువ మంది కూలీలను పనులలో పాల్గొనేలా చూడవలసినదిగా ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఎంపీడీఓ ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలు తీర్మానలు చేసి ఉపాధిహామీ పనులు పెట్టాలన్నారు. ఉపాధిహామీ పనిదినాలు పెంచాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, మెడికల్ కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని, చేసిన పనులకు వారంవారం వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామసభలో తీర్మానం చేసిన ఉపాధి హామీ పనులను ఎలాంటి అవినీతికి తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు.

# పులివెందులను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదే

**వైఎస్‌ఆర్సీపీ యూత్ నాయకులు వి. రామ్‌లక్ష్మణ్ రెడ్డి**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: 14 సంవత్సరాలు సీఎంగా చేసిన చంద్రబాబు కూడా కుప్పంను పులివెందుల తరహాలో అభివృద్ధి చేయలేకపోయారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పులివెందుల కు ఎన్ని కోట్లు అభివృద్ధికి విడుదల చేశారో టిడిపి నేత బిటెక్ రవి చెప్పాలనీ వైఎస్ ఆర్సీపీ యూత్ నాయకులు వి.రామ్‌లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. ఇప్పటికీ అధికారం లేకపోయినా మా నాయకులు జగన్ మోహన్‌రెడ్డి అవినాష్ రెడ్డి చొరవతో ఎంపి ల నిధులతో ఆగిన పులివెందుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి  పాడా నిధుల ద్వారా పులివెందులను అభివృద్ధి చేస్తుంటే చంద్రబాబు చూసి ఓర్వలేక ఇక్కడికి ప్రచారానికి వచ్చి ఇంత నిధులు పులివెందులకు అవసరమా అని వెటకారం చేసిన ఘనతచంద్రబాబుదే పులివెందుల కు కొన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసి చివరి 10 శాతం మిగిలిన పనులు చేయలేక పదే పదే ప్రస్తావిస్తూ రాజకీయంగా లబ్ధి పొందుతారు  పులివెందుల ప్రతిష్ట ను దెబ్బ తీసిన నీచ సంస్కృతి బిటెక్ రవి దే పులివెందుల లో మిగిలిన  5 శాతం యుజిడి పనులు వాటర్ గ్రిడ్ పనులు స్మశాన వాటిక పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఈ తొమ్మిది నెలల్లో ఎంత మేర నిధులు పులివెందులకు బిటెక్ రవి తెప్పించారో చెప్పాలి. ఇక పులివెందుల అభివృద్ధి ఎవ్వరి హయం లో జరిగింది అనేది చిన్న పిల్లాడిని అడిగిన చెప్తారు అని, కవ్వింపు చర్యలు మానుకొని అభివృద్ధి కొనసాగించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

# సీనియర్స్ హాకీ రాష్ట్ర స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన పెండ్లిమర్రి కేజీబీవీ విద్యార్థి



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 8, 9,10 నెల్లూరు లో జరిగిన సీనియర్స్ హాకీ రాష్ట్ర స్థాయి పోటీలు జరగగా అందులో పెండ్లిమర్రి కేజీబీవీ లలిత అను విద్యార్థి పోటీ లో పాల్గొని  గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్బంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ సరస్వతి పీఈటీ సంతోషి లలిత ను అభినందించారు.

# క్రమశిక్షణగల విద్యతోనే బాలికలకు బంగారుభవిష్యత్తు

**యస్.ఐ. ఘన మద్దిలేటి..**



కలసపాడు, మేజర్‌న్యూస్: నేటి సమాజంలో బాలికలు బాలురతో సమానంగా విద్యతోపాటు క్రీడలలో కూడా పోటీగా రాణించాలని కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్  ఘన మద్దిలేటి విద్యార్థినులకు పిలుపునిచ్చారు. మంగళవారం కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ఆవరణలో పరిసరాలను పరిశీలించారు ముఖ్య అతిథిగా పాల్గొన్నా యస్.ఐ.  ఘన మద్దిలేటి  మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలవాలని  ఉపాధ్యాయులు బోధించే విధానంలో మీకు అర్థం కాని విష యాన్ని వెంటనే అడిగి తెలుసుకోవాల్సిన అవసరం విద్యార్థులపైనే ఉందని విద్యాబుద్దులతోనే మానవ జన్మ సార్థకత చేకూరుతుందన్నారు.  తెలియజేసిన ప్రతి విషయాన్ని జ్ఞాపకం చేసుకుంటూ విద్యలో పోటీపడి నేటి సమాజంలో పురుషుల కంటే బాలికలు అన్ని రంగాల్లో ముందున్నారనే అభిప్రాయాన్ని నేటిసమాజంలో నమ్మకం,కలిగించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో చుట్టుపక్కల పరిశీలించారు  . ఉపాధ్యాయ సిబ్బంది కి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో  ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి కస్తూర్బాగాంధీ బాలికల కళాశాల సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వెట్టి చాకిరిని నిర్మూలిద్దాం




వేంపల్లె, మేజర్‌న్యూస్:వెట్టి చాకిరి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లాకు చెందిన రోప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఆవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేంపల్లి మండలంలోని కుమ్మరం పల్లె గ్రామంలో ఉన్న యానాది కాలనీ, నేలవరం తండాలలో నిర్వహించిన వెట్టి చాకిరి నిర్మూలిద్దాం, అక్రమ రవాణాను అరికడదాం అనే నినాదంతో కళా మైత్రి కళాబృందం పాట మాట ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, తహసిల్దార్ హరినాథ్ రెడ్డి, ఆర్ ఐ లోకేష్, సీఐ సురేష్ రెడ్డి, ఎస్సై రంగారావు, కళాబృందం టీం లీడర్ ఆర్ వేమనారాయణ, నరసింహులు, అనురాధ, లక్ష్మి, జగదీష్, బొజ్జప్ప, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి కౌన్సిలర్, మరో 20 మంది టిడిపిలోకి చేరిక

## చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు చూసి వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగూట్ల మధుసూదన్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర అభివృద్ధి, బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ లోకి వైఎస్ఆర్సిపి చెన్నా రెడ్డి కాలనీ 30వ వార్డు కౌన్సిలర్ కొట్లూరు షాహీద , మరో 20 మంది మంగళవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాహిద మాట్లాడుతూ గత వైసిపి పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు కు ఆకర్షితులై వైకాపాను వీడి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వైకాపా పార్టీలో ఎంత కష్టపడినా కొంతమందికే ప్రాధాన్యత ఉందని కష్టపడి పని చేసినవారికి గుర్తింపు లేదన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. మున్సిపాలిటీ టిడిపి కైవసం చేసుకునేందుకు కష్టపడి పని చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అందరికీ న్యాయం చేసుకుంటూ పోతున్నదని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఏమి న్యాయం జరగలేదని, కూటమి ప్రభుత్వంలో చేరితే ప్రజలకు కూడా నేను న్యాయం చేసేందుకు వీలుంటుందని ఉద్దేశంతో మధుసూదన్ రెడ్డి సమక్షంలో సిద్దయ్య మరో 20 మంది కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరామని ఆమె అన్నారు. అనంతరం తూగుట్ల మధు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మున్సి పాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా కొన్నిచోట్ల రోడ్లు,భూగర్భ డ్రైనేజీ నీటి సమస్యలు కూడా ఉన్నాయని,ఈ సమస్యలను పులివెందుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్‌రవి దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీలో విజయకేతనం ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి, టిడిపి మాజీ కౌన్సిలర్ పద్మావతి, అంజి, భాష, చాంద్ బాషా, బాబావాలి, కమల్ భాష, షాజహాన్, శీను, రాజవల్లి, రోషన్ వల్ల, ముబారక్, తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఐసి లో 3, 4 తరగతుల్లో నూతన నియామకాలు చేపట్టాలి


## రఘునాథరెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి




కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఎల్ఐసి లో కేవలం ఈ ఆర్థిక సంవత్సరం 9 నెలల లోనే 3,130 మంది క్లాస్ 3, 4 తరగతుల్లో సిబ్బంది తగ్గిందని, పాలసీదారులకు మెరుగైన సేవలందించేందుకు నూతన నియామకాలు అవసరమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో లిరఘునాథరెడ్డి మాట్లాడుతూలి సంస్థలో నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదని, తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, బ్యాంకులలో, సాధారణ బీమా రంగంలో, ఇతర రంగాలలో ఇచ్చినట్టుగా తమ సంఘానికి కూడా గుర్తింపు పునరుద్ధరించాలని అన్నారు. లేని పక్షంలో, ఫిబ్రవరి 20 న గంటపాటు దేశవ్యాప్తంగా ఎల్ఐసి సిబ్బంది సమ్మె నిర్వహిస్తారని అన్నారు. పర్సనల్ మేనేజర్ కు మెమోరాండం అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్‌ను కలిసి మెమొరాండం సమర్పించింది. నూతన నియామకాలు, యూనియన్ గుర్తింపు అంశాలపై తమ ఆకాంక్షలను ఎల్ఐసి సీఈవోకు తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, సుధీకర్, వసుప్రద, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, పర్వీన్, రత్న కిషోర్, పద్మజ, లీలాలక్ష్మి, శ్రీనివాస కుమార్, రఘు, చిన్నయ్య, సాదక్, గౌస్, శ్రీనివాసులు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

## కండువాలు వేసి ఆహ్వానించిన పరిశీలకుడు



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లి క్రిష్టియన్ కాలనీకి చెందిన 10 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరారు. మంగళవారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపి పార్టీలో క్రిష్టియన్ కాలనీకి చెందిన బాబు, రమేష్, సురేష్, గంగరాజు, విజయ్, రాజు, రమేష్, బాబు, ఆశోక్, సురేంద్ర అనే వారు చేరడం జరిగింది దీంతో వారందరికి టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న పథకాలను చూసి వైసీపీ నుండి టిడిపిలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కాబట్టి వైసీపీ నుండి టిడిపిలో చేరిన ప్రతి కార్యకర్త సైనికులుగా పార్టీ కోసం పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి లోకీ చేరేందుకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు వస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలకు ఉన్న సమస్యలను కూడ తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మహమ్మద్, వేమ కుమార్, శివ, యుగంధర్, గంగాధర్ రెడ్డి, గోగుల మల్లికార్జున, వెంకటేష్, వీరబద్రతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు..

# సరైన నష్టపరిహారం అందించాలి

## జాయింట్ కలెక్టర్ కురైతులు వినతి



రాజుపాళెం, మేజర్ న్యూస్: జాతీయ రహదారికి భూమి కోల్పోతున్న రైతులకు రిజిస్ట్రేషన్ విలువతో కాకుండా బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని రైతులు జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు మంగళవారం సాయంత్రం కొర్రపాడు గ్రామ సచివాలయం ఆవరణంలో జాతీయ రహదారి 440కి భూమి కోల్పోతున్న రైతులతో గ్రామ సభను నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధితిసింగ్ రైతులతో మాట్లాడారు. గత మూడేళ్లుగా భూమి క్రయవిక్రయాలు ఆధారంగా నష్టపరిహారం అందిస్తామన్నారు జాతీయ రహదారికి భూమి కోల్పోతున్న రైతులకు ప్రస్తుతం ఇస్తున్న ఎకరాకు10.60 లక్షలు కాకుండా మరో 5 లక్షలు అదనంగా నష్టపరిహారం ఇస్తామన్నారు ప్రస్తుతం ఉన్నరోడ్డుకు పక్కనే పోతున్న భూములకు సరైన పరిహారం ప్రకటించామన్నారు కొర్రపాడు రెవిన్యూ గ్రామానికి సంబంధించి రోడ్డుకుభూమి కోల్పోతున్న రైతుల వివరాలతో అవార్డును ప్రకటిస్తామన్నారు ఆ తర్వాత మరి కొంతనష్ట పరిహారం కోసం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయచ్చు అన్నారు భూమి కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు ప్రొద్దుటూరుపట్టణానికి తమ గ్రామం దగ్గరలో ఉందని ఇక్కడ బహిరంగ మార్కెట్ ధరల ప్రకారం ఎకరాకు 35 లక్షల నుంచి 40 లక్షల వరకు ధరలు పలుకుతున్నాయని రైతులు జాయింట్ కలెక్టర్ కు వివరించారు కెసికెనాల్ ద్వారా నీటి పారుదల సౌకర్యం ఉన్నందువల్ల భూములకు మంచి ధరలు ఉన్నాయన్నారు అందుకు అనుగుణంగా ధరలు చెల్లించాలన్నారు రోడ్డు వేసిన తర్వాత రోడ్డు ప్రక్కన ఉన్నభూముల్లో వర్షపు నీరు నిల్వఉండకుండా రోడ్డు నిర్మించేటప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రైతులు తెలిపారు జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని జాయింట్ కలెక్టర్ రైతులకువివరించారు గ్రామ సభలో జాతీయ రహదారి భూ సేకరణస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ గ్రామ సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి తహశీల్దార్ వెంకటేశ్వర్లు డిప్యూటీ తహశీల్దార్ మనోహర్ రెడ్డి మండల సర్వే అధికారి విజయ భాస్కర్ ఆర్ ఐ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ, ఎస్ఐ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో స్థాయికి మించి ప్రయాణికులు కలిగి ఉన్న ఆటోలను ఆపి పోలీస్ స్టేషన్ ఆవరణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు ఎస్ఐ కొండారెడ్డిలు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి పై కేసులు నమోదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన అన్ని రకాల రికార్డులు కలిగి ఉండాలని, యూనిఫామ్ తప్పక ధరించాలని, ఎవరైనా ఆటోలో ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకున్నా ,ఆటో పైన కూర్చోబెట్టినా, ఆటోకు ఇరుప్రక్కల ప్రయాణికులు కలిగి ఉన్నను వారిపై చర్యలు తీసుకొని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామ సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ పరిధిలోని కలమల్ల 1 గ్రామ సచివాలయంను ఎంపీడీవో వెంకటరమణయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా సచివాలయం దగ్గర సిమెంట్ రోడ్డు మీద మురికి నీరు ప్రవహించడం గమనించి, పంచాయతీ కార్యదర్శి వారితో కలిసి వెళ్ళి ఇంటి యజమానులకు మురికి నీరు రోడ్డు మీదకు వదలడం వల్ల ప్రజలు జారి కింద పడటం తో పాటు ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నది .కావున ఎవరు కూడా ఇంట్లో మురికి నీరు రోడ్డు మీదకి వదల వద్దు అని చెప్పడం జరిగింది.ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్ ని పిలిపించి రోడ్డు మీదకి మురుగు నీరు వదలకుండా ఇంటి యజమానులకు సోక్ పిట్ ఏర్పాటు చేయించాలి అని ఆదేశించడం జరిగింది.కలమల్ల గ్రామంలో ఇంకా ఎవరికైనా ప్రజలకి సోక్ పిట్ అవసరం ఉన్నట్లు ఐతే వారి వివరాలు కూడా సేకరించి తనకి పంపించాలి అని అదేశించం జరిగింది. ఈ కార్యక్రమంలో కలమల్ల పంచాయతీ కార్యదర్శి హరినాథ , ఇంజినీరింగ్ అసిస్టెంట్ మరియు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఒక చిన్న గోడ కొట్టి మమ అనిపించుకున్న రెవెన్యూ అధికారులు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్: అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో అధికారులు తూతూ మంత్రంగా ఒక గోడ పడగొట్టి మమ అనిపించుకున్నారని రాజంపేట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాజంపేట బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెవెన్యూ సభలలో బోయనపల్లి గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు వచ్చి తూతూ మంత్రంగా కాంపౌండ్ గోడ పడగొట్టి సమగ్ర సర్వే చేసి హద్దులు ఏర్పరచకుండా మమ అనిపించుకున్నారని, పిల్లర్స్ ఇతర జోలికి వెళ్లకుండా మొదటగా వారు ఎంతవరకు భూమిని ఆక్రమించుకున్నారు పూర్తి సర్వే చేయలేదన్నారు. ఇలా కాంపౌండ్ వాల్ పడగొట్టిపోతే ఎలా అని, చెరువుకు సంబంధించి పాత రికార్డ్స్ సర్వేనెంబర్ 1019- 1, 1050 లలో 56.76 ఎకరాల భూమి ఉందని , అది ఎంతవరకు కబ్జా అయ్యింది, ఆ వివరాలన్నీ పూర్తిగా తెలిపి సమగ్ర సర్వే చేసినప్పుడే దానికి న్యాయం చేకూర్చిన వారు అవుతారన్నారు. కళాశాల అనుకుని ఉన్న కాంపౌండ్ తొలగిస్తే అది చెరువు తొట్ట భూమి అయినప్పుడు కళాశాలకు వెళ్లే రహదారి కూడా చెరువు తొట్టలోకి వస్తుంది కనుక రోడ్డుకి ఇరువైపులా ఉన్న కాంపౌండ్ రోడ్డు కూడా చెరువు తొట్టలోకి వస్తుందా లేదా అని రెవెన్యూ అధికారులు విచారణ జరపాలన్నారు. అక్కడున్న స్మశానం నాలుగు నుంచి ఐదు గ్రామాలకు సంబంధించిన స్మశానమని, ఆ స్మశానంకు ఇంకా ఎంత భూమి ఉండాలి అనే రెవెన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు కళాశాల వారి పలుకుబడికి లొంగకుండా సమగ్ర విచారణ జరపాలన్నారు. ఈ భూమి ఆక్రమణతో పాటు కళాశాల పైన అనేక రకాల భూములు ఆక్రమించుకున్నారని ఫిర్యాదులు ఉన్నాయని, వాటన్నిటిపై కూడా సమగ్ర సర్వే చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నాగేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చలపతి నాయుడు మృతి పార్టీకి తీరని లోటు

## దాసరిపల్లి జయచంద్రారెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆయన అంత్యక్రియలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చలపతి నాయుడు సీనియర్ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా పలు సేవలు అందించి ప్రజల మన్ననలు పొందినట్లు కొనియాడారు. తంబళ్లపల్లి మండలంలో ఓ సీనియర్ నాయకుడిని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు,ఆనంద, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్, మాజీ జెడ్పిటిసిరామచంద్ర, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, ఆదిరెడ్డి, కుమార్ నాయుడు, జైపాల్ నాయుడు, సోమశేఖర్, జయరాం రెడ్డి, ధన శేఖర్, మ్యూజికల్ శివ, శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా నాన్న ఆశయాలన్ని మీరైనా బ్రతికించండి

**మృతిని పిల్లల బాధ వర్ణనాతీతం – నేనున్నానంటూ భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

**మృతిని కుటుంబానికి 10 లక్షల చెక్కు పంపిణీ..**





కోడూరు, మేజర్న్యూస్: బి కోడూరు మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన విద్యుత్ షాక్తో తన తండ్రి జయసుబ్బారెడ్డి మృతి చెందడంతో వారి పిల్లల తన తండ్రి మరణించలేదని వస్తాడని మృతుని పిల్లలు చెబుతూ ఉండడం ఆ పిల్లల మనోవేదనను చూసిన గ్రామంలోని ప్రజలు బంధువులు కన్నీటి పర్వతమయ్యారు. తమ తండ్రి మమ్మల్ని ఉన్నత చదువులు చదివించాలని ఆశయంతో రాత్రింబవళ్లు కష్టించి మమ్మల్ని చదివిస్తున్నారని మా చదువు అభ్యున్నతికె ఆరుగాలం కష్టించేవాడని మా తండ్రి ఆ పొలాన్ని నమ్ముకుని మా కుటుంబం జీవనం సాగించేవారమని. ఉన్నఫలంగా విద్యుత్ షాక్తో మా తండ్రి మా నానమ్మ చనిపోవడంతో మా కుటుంబం అనాధల అయ్యామని వారు కన్నీటి పర్వతంతో వచ్చిన వారితో తెలుపుతూ ఉండడముతోవారిని ఓదార్చలేక గ్రామంలోని ప్రజలు మనోవేదనకు గురయ్యారు. మా నాన్న ఉన్నత చదువులు చదువుకొని మా గ్రామానికి మంచి పేరు తేవాలని తెలుపుతూ ఉండేవాడని ఉన్నపలంగా మరణించడంతో మా నాన్న ఆశయాన్నిఆశయాన్ని ఎవరు నెరవేరుస్తారని కన్నీటితో వచ్చిన వారిని వేడుకుంటున్న దృశ్యం అక్కడున్న వారిని చెబుతూ ఉండడంతో వారి బంధువులు వారిని ఓదార్చేలేక అన్నిటికి భగవంతుడే దారి చూపిస్తారని వారికి భరోసా విద్యుత్ షాక్తో తల్లి కొడుకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న బద్వేల్ టిడిపి నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమన్వయకర్త రితీష్రెడ్డి రాష్ట్ర నాయకులతో, ఉన్నత అధికారులతో చర్చించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని తెలపడంతో అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారుల ద్వారా మృతుని కుటుంబానికి చలో ఐదులక్షలు నష్టపరిహారం చెక్కును మంజూరు చేయించారు. గుంతపల్లి గ్రామానికి చేరుకొని విద్యుత్ ఘాతానికి మృతి చెందిన తల్లి కొడుకు కరెంట్ షాక్తో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారికి సంతాపం తెలిపారు. మృతి చెందిన కుమార్తె కుమారులు మా నాన్న ఆశయాన్ని మీరైనా బతికించండి అంటూ టిడిపి ఎమ్మెల్యే విజయమను కోరగా వెంటనే ఆమె స్పందించి రాష్ట్ర నాయకులతో చర్చించి మీ నాన్నగారు మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించే ఆశయాన్ని పార్టీ తరఫున ఆదుకుంటామని ఆమె భరోసా ఇచ్చింది. ఆ చిన్నారులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మను అడుగుతున్నప్పుడు ఆ పిల్లల బాధను చూసి ఆమె కూడా కంటతడి పెట్టి నేనున్నాను అంటూ అదే విధంగా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ మీకు అండదండగా నిలుస్తామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి తరఫున ఐదు లక్షల రూపాయల చెక్కును విద్యుత్ శాఖ భరణి కృష్ణ ఏడీఈ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా పది లక్షల రూపాయల చెక్కులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బికోడూరు మండల టిడిపి నాయకుడు రామచంద్రారెడ్డి నీటి సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి విద్యుత్ శాఖ సిబ్బంది టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బండి నరవ దేవాలయ నిర్మాణానికి రూ. కోటి నిధులను మంజూరుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : పోరుమామిళ్ల మండలం టేకూరుపేట రోడ్డులో గల బండి నరవ దేవాలయ ప్రదేశంలో పోరుమామిళ్ల, బికోడూరు, కాశినాయన, కలసపాడు మండలాలలోని దాతల సహకారంతో 108 శివలింగములతో శ్రీ నందీశ్వరాలయాన్ని నిర్మించి సదరు ప్రదేశాన్ని కడప జిల్లాలోనే ఒక గొప్ప ఆధ్యాత్మిక ధార్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించడం జరిగింది . భక్తుల సంకల్పం, కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు మాజీ ఎమ్మెల్యే కొనిరెడ్డి విజయమ, బద్వేల్ తాలూక టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిల కృషితో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోటి రూపాయలు ప్రభుత్వ నిధులను దేవాలయ నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు రితేష్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ గౌరవ అధ్యక్షులు బీరం రామలక్ష్మి రెడ్డి సహకారంతో దేవాలయ కమిటీ అధ్యక్షులు పంగా గురివిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, సభ్యులు పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఫణీరావు స్వామి ,కల్లూరు రాంభూపాల్ రెడ్డి , పెద్దిరెడ్డి రమణారెడ్డి, గుర్రం పుల్లపనాయుడు, బీరం రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో విజయమ్మను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ బండి నరవ దేవాలయ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా, టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు తన శాయశక్తుల సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టేకూరుపేట చంద్రయ్య, నరసింహ రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,పద్మనాభ రెడ్డి, కమ్మువారిపల్లె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసును చేధించిన అట్లూరు ఎస్సై బి.రామక్రిష్ణ



అట్లూరు, మేజర్న్యూస్: అట్లూరు మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు ఎగువపల్లి కాలనీలో నివాసం ఉండే చల్లా కొండయ్య ఇంటిలో గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన దొంగతనం జరిగిందని అట్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసిన అట్లూరు ఎస్సై బి రామక్రిష్ణ ఎంతో చాకచక్యంగా కేసుకు సంబంధించి దర్యాప్తు చేపట్టడంతో పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్నటువంటి సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగతనం చేసిన మైనర్ బాలుడిని పట్టుకున్నారు దొంగతనం చేసిన బాలుడి దగ్గర నుండి బంగారు చైను, సరుడు, నాలుగు ఉంగరాలను కలిపి మొత్తం మైనర్ బాలుడి దగ్గర నుండి ఆరు తులాల బంగారాన్ని రికవరీ చేసి జువైనల్ జస్టిస్ బోర్డుకు పంపించడం జరిగిందని అట్లూరు మండల ఎస్సై బి రామక్రిష్ణ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు కేవలం 67 రోజులలో దొంగతనం కేసును చేదించిన అట్లూరు ఎస్సై బి రామకృష్ణ పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కడప జిల్లా ఎస్పీని కలిసిన మహిళా పోలీసులు



కడప, మేజర్న్యూస్ : కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఈజీ అశోక్ కుమార్ ను జిల్లా సచివాలయ మహిళా పోలీసుల అసోసియేషన్ మంగళవారం కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు, నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కడప జిల్లాలోని సచివాలయ మహిళా పోలీసులు గౌరవపూర్వకంగా కలిశారు, మహిళా పోలీసుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే వసంత లక్ష్మి, జిల్లా ప్రెసిడెంట్, నాయకురాలు సరిత కుమారి, విద్యాదరి తదితరులు పాల్గొన్నారు..

# బాబు జాగ్జీవన్ రాం విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయించాలి

### పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు దుద్యాల జయచంద్ర

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు గ్రామపంచాయతీ అధికారికి పంచాయతీ సర్పంచ్‌కి అల్ ఇండియా బాబు జాగ్జీవన్ రాం సమతా మూవ్మెంట్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు దుద్యాల జయచంద్ర ,సీనియర్ దళిత నాయకులు వంకాయల శివయ్య, చిగురుపాటి శంకరయ్య, నగిరిపాటి సంతోష్ కుమార్, గంపల బాలసుబ్రమణ్యం, తదితర నాయకులు కలసి బాబు జాగ్జీవన్ రాం కాంస్య విగ్రహం స్థాపించడానికి స్థలం కేటాయించ వలసినదిగా వినతి పత్రం అందజేశారు.పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ,సర్పంచ్ శివయ్య సానుకూలంగా స్పందించారు, వీలైనంత త్వరలో ఏప్రిల్ 5 లోపల విగ్రహం ప్రతిష్ఠ చేయాలని ధృడ సంకల్పంతో దళిత నాయకుడు దుద్యాల జయచంద్ర కోరారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : కోడూరు మండలం వి పి ఆర్ కండ్రిగ పంచాయతీ, లక్ష్మీపురం ఎస్ టి కాలనీకి చెందిన నవీన్ పొలం పనుల నిమిత్తం వెళ్తుంటే కరెంటు వైర్ తగిలి చనిపోయారని తెలుసుకొని కోడూరు ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సదుద్దేశంతో నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్కొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో సూసైడ్ వీడియో



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి టౌన్ సంత గేటు వీధికి చెందిన సి. అస్లాం అను అతను జనసేన పార్టీ మండల అధ్యక్షుడుగా ఉన్నాడు. స్మార్ట్ మీటర్స్ కాంట్రాక్ట్ వర్క్ నిమిత్తం హైదరాబాదులో ఉన్న ఒక కంపెనీ వారికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి మరియు మరి కొంతమందికి సుమారు 7 లక్షల రూపాయలు ఇచ్చి, ఇతని వద్ద వర్క్ చేస్తున్న వారికి రెండు నెలలుగా జీతం ఇవ్వలేక , మరియు ఇతనితో ఉన్న పార్ట్నర్స్ ముగ్గురికి డబ్బులు ఇవ్వలేక , వర్క్ చేసినటువంటి డబ్బులు సమయానికి అందక పోవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంటానని ఉదయం వీడియోరిలీజ్ చేసినాడు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అతని యొక్క కాల్ డేటాను సేకరించి, డాగ్ స్క్వాడ్‌లను పిలిపించడమైనది. కలికిరి సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు మూడు టీములుగా ఏర్పడి అతని ఆచూకీ కనుగొనడంతో కథ సుఖాంతమైనది.

# తహశీల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నా జయప్రదం చేయండి

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐరాష్ట్రస్థాయి నాయకుల పిలుపుమేరకు ప్రతి పేదవాడికి మూడు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో రెండు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇవ్వాలని అందుకోసం తమ శక్తి వంచన లేకుండా పోరాడుతామని పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం 13వ తేదీ ఉంటుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య రైతు సంఘం నాయకులు తిప్పన ప్రసాద్ పిలుపునిచ్చారు ఇంతకుముందు చిట్వేలి మండలంలో పనిచేసిన గౌరవ తాసిల్దార్ గట్టమీద పల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నిరుపేదలైన పేదవారి నుండి దరఖాస్తులను స్వీకరించి అక్కడ ఉన్న భూమిని చదును చేసి ప్రయత్నాలు చేయడం జరిగింది కానీ అధికారులు మారారు కానీ పేదవారికి ఇంటి పట్టాలు రాలేదు వారు ఆశగా



ఎదురు చూడడం తప్ప చేసేదేమీ లేక మిన్న కుండడం జరుగుతున్నది ఆశా దీపంలా కమ్యూనిస్టు పార్టీ ముందుకు రావడం మంచి పరిణామం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం తాసిల్దార్ అయినా సరే నిరుపేదలైన దరఖాస్తులు స్వీకరించిన వారందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ప్రజల విన్నపముసుక్కసురేష్. సుక్క లక్ష్మీదేవి . బ్రహ్మయ్య. రాజు. ముత్యం రమణయ్య. సుబ్రహ్మణ్యం వెంకటసుబ్బమ్మ. పెంచలమ్మ. శ్రీను. అంకమ్మ పాల్గొన్నారు

# ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**కలికిరి మేజర్ న్యూస్ :** నేడు కలికిరి లో జరగబోయే విద్యుత్ అదాలత్ ను వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలికిరి ఏఈ తెలిపారు. పీలేరు డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని బుధవారం పీలేరు డివిజన్ ఇఇ వై.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కె.వి.పల్లి, పీలేరు, కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ, కలకడ మండల విద్యుత్ సమస్యలపై ఉదయం 11.30 నుండి మద్యాహ్నం 1.30 వరకు కలికిరి సబ్ డివిజన్ (మదనపల్లి రోడ్డు) వద్ద విద్యుత్ అదాలత్ ఉంటుందని తెలిపారు.

# రైతులు తమ భూముల యూనిక్ ఐడి కోసం వివరాలు నమోదు చేసుకోండి



**రామాపురం మేజర్‌న్యూస్:**
రైతులు తమభూముల యూనిక్ ఐడి నమోదు కోసం భూమి యొక్క పట్టాదారు పాసుబుక్ లేదా వన్ బి రైతు ఆధార్ కార్డు సంబంధిత లింకు ఉన్న ఫోన్ నెంబర్ రైతు సేవ కేంద్రంలో నమోదుచేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్ట పల్లి రైతుసేవ కేంద్రంను మంగళ వారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు ( యూనిక్ ఐడి ) ఆధార్ కార్డ్ తరహాలో ఇస్తుందన్నారు. సొంత భూములు గల రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న వివిధ పథకాలు రాయితీలు పిఎం కిసాన్ ఎరువుల రాయితీలు పెట్టుబడి రాయితీలు పంటల రుణాలు వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సేవలు పొందాలంటే రైతు ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరి నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ నమోదు కార్యక్రమం గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలలో నమోదు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై నాగమణి ఏ ఈ ఓ కవిత రైతుకే సేవ కేంద్రం సిబ్బంది లక్ష్మీదేవి రైతులు పాల్గొన్నారు.



# శ్రీపాలేటి గంగమ్మ ఆలయానికి రూ.లక్ష విలువ గల రేకులు వితరణ

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని చింతమాకులపల్లెకి చెందిన శిద్ధల ఈశ్వరమ్మ,శివారెడ్డి వీరి కుమారుడు కోడలు శిద్ధలపుష్పాంజలి ప్రదీప్ రెడ్డి పాలేటి గంగమ్మ దేవస్థానం భోజనశాల నిర్మాణం కొరకు రేకులు మరియు వాటికి కావలసిన వస్తువులను మంగళవారం ఆలయ ధర్మకర్త పూజారి అంజికి అందజేశారు.వీటిని అమ్మవారి భక్తులందరికీ ఉపయోగపడేలా నిర్మించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా పూజారి అంజి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్నారు.రేకుల వితరణ చేసిన సిద్ధల కుటుంబానికి అమ్మవారి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.



# నకిలీ పత్రాలు సృష్టించి తన తల్లి భూమిని ఆక్రమించుకున్నారు

### – భూసమస్యను సీఎం నుండి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం – న్యాయం చేయాలని బాధితురాలు కుమార్తె బి.లలిత వేడుకోలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
మదనపల్లినియోజకవర్గం,రామసముద్రం మండలం ,నారిగాని పల్లి పంచాయతీ ఎర్రనేలపల్లి గ్రామానికి చెందినలెట్‌జె.వెంకటరమణ రాజు భార్య జె.లక్ష్మమ్మ (66)కు చెందిన భూసమస్య పరిష్కారం కోసం ఎపి సియం చంద్రబాబు నాయుడు మొదలుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ వరకు పలువురిని కలసి న్యాయం కోసం విజ్ఞప్తి చేయడం జరిగిందని బాధితురాలు కుమార్తె బి.లలిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి.చలపతితో కలసి బి.లలితలు మాట్లాడుతూ చెవుడుతో బాధపడుతున్న తమతల్లికి సంబందించిన భూమికి నకిలీపత్రాలతో అక్రమంగా భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్,డిస్ట్రిక్ట్ కలెక్టర్,




మదనపల్లి సబ్ కలెక్టర్,నియోజకవర్గం శాసన సభ్యులకు స్థానిక మండల తహసీల్దార్,సిఐ,ఎస్ఐల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు.అయితే తమ విజ్ఞప్తిపై స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం తమ పిర్యాదును పూర్తి స్థాయిలో విచారించి అన్ని సక్రమంగా వున్నాయిని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సిపారసు చేయడం జరిగిందన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తు లక్ష్మమ్మకు చెందిన భూమి రికార్డులు పరిశీలించి ఆమెకు స్వాధీనం చేయాలనీ ఆదేశాలు ఇచ్చారన్నారు. దీనిపై స్పందించిన అధికారులు గత ఏడాది నవంబర్20న క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి స్వాధీనం చేశారని తెలిపారు.అయినా తిరిగి కబ్జాదారులు యదావిధిగా భూమిని స్వాధీనం చేసుకొని ఇబ్బందులు పెట్టడం జరిగిందని,దీనిపై తిరిగి వృద్దురాలికి భద్రత కల్పించి,కబ్జాదారుల ఆగడాలను అరికట్టి న్యాయం చేయాలని కోరుతూ తిరిగి అన్నిస్థాయిల్లో అధికారులను కలసి విన్నవించడం జరిగింది.అయితే స్థానిక నేతలు ఇందులో జోక్యం చేసుకొంటూ,కులసంఘాలు నాయకులతో కలసి సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై అధికారులు మానవీయ కోణంలో వృద్దురాలి పేరుపైన 1- బి మంజూరు చేసి,కబ్జాదారుల నుండి రక్షణ కల్పించి,నకిలీ 1-బిని ఆన్ లైన్ నుండి తొలగించాలని కోరారు.

# టిటిడి కళ్యాణ మండపాన్ని త్వరగా ప్రారంభించాలి

**తులసిరెడ్డి**



వేంపల్లి, మేజర్‌న్యూస్: పేదలకు,మధ్య తరగతి వారికి అందుబాటులో వుండే విధంగా టిటిడి 15 సంవత్సరాల క్రితం వేంపల్లిలో కళ్యాణ మండపాన్ని నిర్మించారన్నారు.నిర్వహణ సరిగా లేని కారణంగా నాలుగు సంవత్సరాల క్రిందట మూతపడిందనీ మండపాన్ని కూల్చివేసి మళ్ళీ అదే స్థలంలో 1 కోటి 30 లక్షల రూపాయలతో కొత్త కళ్యాణ మండపాన్ని నిర్మించారన్నారు.. పూర్తి అయి 5 నెలలు అయినా ఇప్పటివరకు ప్రారంభం కాలేదన్నారు.ఇలాగే కొనసాగితే మళ్ళీ శిథిలావస్థకు చేరుకుంటుందనీ వెంటనే ప్రారంభించాలని టీటీడి అధికారులకు తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, నాగరాజు, వెంకటేష్, మాష్, బద్రీనాథ్, రమణ, వినయ్, సిబ్బంది పవన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# పిల్లలందరికీ నూలు పురుగుల నివారణ మాత్రలు వేయాలి

**వివేకానంద పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమం**



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : జాతీయ నులిపురుగుల దినోత్సవం ను సింహాద్రిపురం లోని వివేకానంద పాఠశాలలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వందశాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయసు పిల్లలు వీరందరికీ అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజనం అనంతరం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శిరిడి సాయిబాబా ఆలయంలో పాలాభిషేకం -హెూమాలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు సమీపాన కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నేడు మాఘ పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి 108 బిందెల పాలాభిషేకం మరియు సామూహిక హెూమాలు నిర్వహించబడునని ఆలయ నిర్వాహకులు శ్రీరామ సుబ్బయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మాఘ మాసంలో అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధంగా శిరిడి సాయినాథునికి క్షీరాభిషేకాలు వేదమంత్రోచ్ఛారణతో వేద పండితులచే హెూమాలు తదితర పూజా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకారాలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని పులివెందల పట్టణ ప్రజలు స్వామివారి అభిషేకాలు హెూమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వ్యవసాయ మండల అధికారి జి.నాగలక్ష్మి**



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల మండలంలోని పులిమెల్ల మరియు బొగ్గుడపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పులివెందుల జి.నాగలక్ష్మి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల వారు రైతులతో ప్రతి ఒక్క రైతు వాళ్ళ భూమి పాస్బుక్, ఆధార్, వారి ఆధారకు లింక్ అయినా ఫోన్ తీసుకొని వారి యొక్క గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్(14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు) తప్పకుండా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందే పథకాలు రాయితీలు పెట్టుబడి మరియు ఎరువుల రాయితీలు పంటల భీమా పంటలకు కనీస మద్దతు ధర పంటల రుణాలు వివిధ రకాల సేవలకు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు తమ ఆధార్ కార్డు మొబైల్ నెంబరు తీసుకొని వారి యొక్క గ్రామ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు గ్రామ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# భారత మాత ముద్దు బిడ్డ దీనదయాల్ ఉపాధ్యాయ


**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్**



వేంపల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీందయాల్ ఉపాధ్యాయ వర్ధంతి ని పురస్కరించుకుని స్థానిక బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాజపాజిల్లాప్రధానకార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం ,అంత్యోదయ ను బీజేపీ పార్టీ కి అందించిన మహానీయుడు మానవతా వాది ,తత్వవేత్త,జ్ఞాని దీందయాల్ ఉపాధ్యాయ అని అన్నారు అంత్యోదయం అంటే సమాజలోని చిట్ట చివరి వ్యక్తి కి సంక్షేమ పథకాలు అండడమే లక్ష్యంగా ప్రభత్వాలు పనిచేయాలని అన్నారు అంత్యోదయను స్ఫూర్తిగా తీసుకుని నాటి ప్రధాని వాజ పాయి గారు,నేటి ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన అందిస్తున్నారని చెప్పారు ప్రపంచ దేశాలలో అగ్రగామీగా భారత్ ను నిలిపెందుకు మోడీ గారు ఎనలేని కృషి చేస్తున్నారని అయినా ప్రతి పక్షాలు బురద చల్లే కార్యక్రమం వదల్లేదని అంటూ ఎంత బురద చల్లితే అంత బాగా కమలం వికసిస్తుందని అనడానికి డిల్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యమే ధ్యేయం గా మోడీ పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు %జూ% సుస్మా,బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్ ,ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివ కృష్ణ, రంగా రెడ్డి,ప్రసాద్ రెడ్డి సురేష్, నాగ ప్రసాద్ సునీల్, సురేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**



బద్వేల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీతో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. మంగళవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యాలయము నందు నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ . డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు . ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు ఆవస్తున్నప్పటికీ నోటిఫికేషన్ అదేవిధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం దారుణం అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడంతో నిరుద్యోగులు విసిగి ఉద్యోగాల కోసం మార్పు కోసం రాష్ట్రంలోనే నిరుద్యోగులు చంద్రబాబు పరిపాలనలో నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగులు అందరూ ఓట్లు వేసి గెలిపించడానికి కీలక పాత్ర పోషించారన్నారు. సూపర్ సిక్స్ హామీల భాగంగా మెగా డీఎస్సీ సంతకం చేశారు కానీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ లను మోసం చేస్తున్నారు వెంటనే డిఎస్సి సకాలంలో పోస్టులు భర్తీ చేయాలి గత ప్రభుత్వంలో సచివాలయం వైద్య శాఖలో నింపుతున్న అవి కాంట్రాక్ట్ పద్ధతిలోనే ఏపీపీఎస్సీ ద్వారా 10, 143 పోస్టులు భర్తీ చేస్తావని 2021 జూన్ 18న జాబ్ కేలండర్ విడుదల చేసింది దీనిపై నిరుద్యోగ యువతలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు అలాగే గత ప్రభుత్వము లో దాదాపుగా 6 100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి రెండేళ్ల తర్వాత దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారన్నారు వెంటనే ప్రైమరీ పరీక్ష నిర్వహించాలని వారు కోరారు లేనిపక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, బద్వేల్ రూరల్ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కే.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్‌ను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలి

**మాజీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఆప్కాస్ సంస్థను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని, రద్దు చేస్తే కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటారని మాజీ ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఫిబ్రవరి 6న కూటమి ప్రభుత్వం మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకో వాలన్నారు. ఆప్కాస్ రాకముందు ఏజెన్సీ వ్యవస్థ నడిచేదని, అప్పు డు దళారులు ఉద్యోగుల జీతాల్లో పర్సంటేజ్ తీసుకునేవారని, ఎప్పుడో 5 నెలలకు, 6 నెలలకు జీతాలు వచ్చేవని, ఉద్యోగ భద్రత ఉండేది కాదని అన్నారు. ఇది గమనించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆప్కాస్ ను తీసుకు వచ్చిందని, ప్రతి నెలా 1వ తారీఖునే జీతాలు వచ్చేవని ఆయన తెలిపారు. ఆప్కాస్ వల్ల కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంతృప్తికరంగా ఉన్నారని, దీని వేరు చేయడం సరికాదని, పాత విధానాన్ని తీసుకురావడం వలన తిరిగి సమస్యలు తలెత్తుతాయని కళ్యాణ్ చక్రవర్తి అంటున్నారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ లాంటి సామాజిక సౌకర్యాలకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ఆప్కాస్ ను పగడ్బంధీగ అమలు చేయాలని ఆయన అన్నారు.

# ప్రతి రైతు “విశిష్ట సంఖ్య” నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి

వేముల మేజర్ న్యూస్::వేముల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి రైతు తప్పకుండా “విశిష్ట సంఖ్య” నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి మంగళవారం పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక నల్లచెరువు పల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతు రిజిస్ట్రేషన్ ను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు.అందులో భాగంగా ఏ.ఓ మాట్లాడుతూ రైతన్నల కోసం కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు,సేవలు అమలు చేస్తున్నాయని,కానీ అర్హులైన లబ్ధిదారులకు చేరడం లేదని,అనర్హులైన వారు రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారు.ఈ నేపథ్యంలోనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం ఈ “విశిష్ట గుర్తింపు సంఖ్య” జారీ చేస్తుందని,అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేలా “ఫార్మర్ రిజిస్ట్రీ” పేరిట ప్రతి రైతుకు నిర్దిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నారు.ఇప్పటికే అన్నదాత వివరాల నమోదు ప్రక్రియ మండల వ్యాప్తంగా మొదలైందన్నారు.ఈ నమోదును రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) ద్వారా రైతులకు ఈ విశిష్ట సంఖ్య జారీ చేసుకోవాలన్నారు. నమోదు చేసిన తరువాత ఆధార్ సంఖ్య తరహాలో ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని ప్రభుత్వ పథకాలు రాయితీలు పరికరాలు తదితర వ్యవసాయ సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికంగా వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

**విశిష్ట గుర్తింపు సంఖ్య అర్హులు వీరే!**

భూమి ఉన్న ప్రతి రైతూ అర్హుడే.రైతులు తమ అధార్ కార్డు,ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నంబర్,పట్టాదారు పాసుపుస్తకం మరియు మెయిల్ ఐడి ఉన్న రైతులు ఐడి నెంబర్ తీసుకుని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని సంప్రదించాలి. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతుల సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్లో నమోదు చేస్తారు.నిర్దేశిత పోర్టల్లో రైతుభూమి వివరాలు,ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ లను నమోదు చేస్తారు.ఈ నమోదు పూర్తికాగానే రైతుల మొబైల్ ఫోన్కు ఓటీపీ వస్తుందని,ఈ ఓటీపీని రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేస్తే నమోదు ప్రక్రియ పూర్తయి రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు.

**విశిష్ట సంఖ్య ద్వారా రైతులు పొందే లాభాలు..**



రైతులకు జారీ చేసే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి తెలిపారు.ప్రభుత్వ పథకాలు,రాయితీలు సహా వ్యవసాయ సేవలు పొందడానికి ఈ గుర్తింపు సంఖ్య ఉపయోగపడుతుందని,విశిష్ట సంఖ్య ద్వారా అర్హులైన రైతుల గుర్తింపు జరుగుతుందన్నారు.అందులో భూమి ఆధారిత పథకాలైన పీయం కిసాన్ సమ్మాన్ నిధి పథకం చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం, పంటల భీమా (పంట ఇన్సూరెన్స్)లబ్ధి పొందుటకు, పంట రుణాలపై వడ్డీ రాయితీ (సున్నా వడ్డీ), వ్యవసాయ శాఖ యంత్ర సేవా పథకం (రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు), రాయితీ పై సూక్ష్మ పోషకాలు,(ఏపీఎంఐపి) సూక్ష్మసేద్యం పై రాయితీ క్రింద బిందు సేద్య పరికరాలు, ప్రభుత్వం మద్దతు ధర కు ధాన్యం కొనుగోలు (ప్రొక్యూర్మెంట్), రైతు సేవా కేంద్రాల ద్వారా తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుందని, ఎరువులు మరియు విత్తనాల ను రాయితీ తో పొందుటకు ఈ విశిష్ట సంఖ్య రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అంతేకాకుండా నీటిపారుదల,తెగుళ్లు నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుందని తెలియజేశారు.అయితే ప్రస్తుతం భూ పట్టాదారునికి మాత్రమే వర్తించే విశిష్ట సంఖ్య మున్ముందు కవులు రైతులు,భూమిలేని వ్యవసాయ కూలీలు,ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తిలో ఉన్న వారికి కూడా ఇది వర్తిస్తుందని ఆయన తెలియజేశారు.

# అర్చకులు శ్రీరంగరాజన్ పై దాడి దుర్మార్గం

## జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్

వేంపల్లె, మేజర్న్యూస్ : చిలుకూరు లోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ పై జరిగిన దాడి దురదృష్ట కరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆలయంలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న రంగరాజన్ పై అల్లరి మూకల దాడి హేయమైన చర్య అన్నారు.దాడి సంఘటన తెలియ గానే తనను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ దాడి ఒక వ్యక్తి పై కాకుండా ధర్మ పరిరక్షణ పై జరిగిన దాడిగా పరిగణించాలని కోరారు.ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను తెలుసుకుని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ దాడి హిందూ ఆలయా ల నిర్వహణ, పరిరక్షణ పై దాడిగా పరిగణించాలని చెప్పారు.ఈ సంఘటనను ప్రతి ఒక్క హిందువు ఖండించి, ఇలాం టివి పునరా వృతం కాకుండా చూడాలని దాసరి రవిశంకర్ హితవు పలికారు.

# బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ ఎస్ఐ



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని బాలికల వసతి గృహాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్, బ్రెస్ట్ బ్రయాన్ హెూమ్, ఓఎల్ఎఫ్ గర్ల్స్ స్కూల్, మరియు హాస్టల్ లను సందర్శించారు. ఆయా పాఠశాలలో మరియు హాస్టల్ లలో సి సి కెమెరాలు మరియు వాచ్ మెన్ ల గురించి వివరాలు అడిగి నేరాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

# అసంఘటిత కార్మికులకు అండగా ఈ- శ్రమ పథకం



అట్లూరు, మేజర్న్యూస్: అసంఘటిత కార్మికులకు అండగా ఉండేందుకు ఈ శ్రమ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బద్వేల్ లేబర్ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ అల్లా బకస్ , లేబర్ ఆఫీసర్ పుల్లయ్య లు మంగళవారం అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామంలో అసంఘటిత కార్మికులను కలిసి పథకం గురించి చైతన్యపరిచారు ఈ పథకం ఆపదలో ఉన్నటువంటి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు ప్రమాదం జరిగితే రెండు లక్షల రూపాయలను, పాక్షిక అంగవైకల్యానికి లక్ష రూపాయలను నామిని బ్యాంకు ఖాతాకు కేంద్ర ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు కడప జిల్లా సిఎస్సి డిఎం సిగ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సిఎస్సి సెంటర్లలో అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ కార్డులను నమోదు చేయడం జరుగుతుందన్నారు అసంఘటిత కార్మికులు ప్రతి ఒక్కరు కూడా ఈ శ్రమ కార్డును నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ సిఎస్సి సెంటర్ సందర్శించి అవసరమైన పత్రాలను తీసుకుని నమోదు చేసుకోవాలని బద్వేల్ లేబర్ ఆఫీసర్ అల్లా బకస్ పేర్కొన్నారు అనంతరం ఆయన వేమలూరు గ్రామంలోని తిరుపాలు సిఎస్సి సెంటర్ ను సందర్శించారు.

# ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు : కడప జిల్లా యుటిఎఫ్ శాఖ



కడప సిటీ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది మాసాలవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబులు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం కడపలోని యూటీఎఫ్ భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను ఆరుమాసాల లోగా చెల్లిస్తామని, ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా మారుస్తూ వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన జీవో 117 ను రద్దు చేస్తామని, సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి మెరుగైన పెన్షన్స్ స్కీం విధానాన్ని అమలు చేస్తామని హామీలిచ్చారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాలుగా తీవ్రంగా నష్టపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను నమ్మి, కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని, తమ ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన ఉంటుందని భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించడం తగదన్నారు. ప్రభుత్వం చేపట్టిన విధానాల వల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం దాపురించిందన్నారు. ఒకపక్క ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూనే మరోపక్క ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపినాథ్, బి.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# భూ వివాదంలో మాకు న్యాయం చేయండి

## అంకిరెడ్డిపల్లి రామసుబ్బమ్మ



బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోనే శ్రీరామ్ నగర్ వద్ద ఉన్న సర్వే నెంబర్ 54/5ఎ 76 సెంట్లు అంకిరెడ్డి పల్లె రామసుబ్బమ్మకు అదే గ్రామానికి చెందిన మేక లక్ష్మయ్య మాకు అమ్మకం చేసి రిజిస్ట్రేషన్ చేశారని అయితే కొంత మంది తనపై దౌర్జన్యం చేసి మా పైన తప్పుడు కేసులు నమోదు చేయించారని ఈ విషయం కోర్టు వరకు వెళ్లగా కోర్టు విచారించి తనకు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని తనపైన కక్ష సాధింపుతో వేధింపులకు కొంతమంది గురి చేస్తున్నారని మా కుమారులను వేధించి మమల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మేక లక్ష్మయ్య వారి వలన మా కొడుకులకు ప్రాణహాని ఉందని రామసుబ్బమ్మ మంగళవారం మీడియాతో తెలిపారు తన కొడుకులైనా అంకిరెడ్డి పల్లె రామిరెడ్డి లక్ష్మిరెడ్డి పైన వేధింపులు గురిచేస్తున్నారని మా కుటుంబానికి ఏమైనా జరిగిన మాపై తప్పుడు కేసులు పెట్టిన మేక లక్ష్మయ్య కారణమని వారు పేర్కొన్నారు మా కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అధికారులు చూడాలని వారు కోరారు.

# అప్పారావు పల్లె లో పైలెట్ ప్రాజెక్టుగా రీ భూ సర్వే



కమలాపురం మేజర్న్యూస్ కమలాపురం మండల పరిది లోని అప్పారావు పల్లెలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న రీ భూ సర్వే ను ఆర్డీవో జాన్ వెర్విన్ తాసిల్దార్ శివరామి రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ భూ సర్వే ను ప్రారంభించిందని అప్పారావు పల్లె గ్రామం నందు పైలెట్ ప్రాజెక్టుగా రీ భూ సర్వే ను చేపడుతున్నామన్నారు ఈ సర్వేకు రైతులందరూ సహకరించాలన్నారు ఈ ప్రాజెక్టు పనిని త్వరగా పూర్తిచేసి రైతుల భూములను ఎలాంటి సమస్యలు లేకుండా రైతులకు అప్పచెబుతామన్నారు రైతులు అందరూ మీరందరి సహకారంతో సర్వే అధికారులు తప్పులు లేకుండా సర్వే నిర్వహించి సర్వే పూర్తి చేయాలని ఆర్డీవో జాన్ వేర్విన్ తెలిపారు. అందు సంబంధించిన రికార్డు లను పరిశీలించి మం డల సర్వేయర్ రి సర్వే డిటి విలేజ్ సర్వే ర్ గ్రామ రెవెన్యూ అధికారి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు సర్వేఅధికారులు కూడా రైతులకు రైతుల సమక్షంలోనే భూ సర్వే చేయాలన్నారు. తాసిల్దార్ పర్యవేక్షణలో ఈ రీ భూసర్వే జరుగుతుందని ఇందులో రైతు లకు ఏదైనా సందేహాలు ఉంటే తాసిల్దారు సంప్రదించాలన్నారు. ఘర్షణలకు దిగితే చట్టపరమనే చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజీ విద్యార్థుల అద్భుత విజయం

## జెఇఇ 2025 ప్రథమ షిఫ్ట్‌లో సరికొత్త రికార్డు

ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని భీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజీ విద్యార్థులు జెఇఇ 2025 ప్రథమ షిఫ్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచారు. ధుష్యంత్ 99.75 పర్సంటైల్, శ్రీరామ్ 99.35 పర్సంటైల్, మేఘశ్యామ్ హరివర్ధన్ 99.1 పర్సంటైల్ అందుకున్నారు. అంతేకాకుండా 98 పర్సంటైల్‌కు పైగా 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 97 పర్సంటైల్‌కు పైగా 19 మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. 119 మంది విద్యార్థులలో 82 మంది జెఇఇ మెయిన్స్‌లో అర్హత సాధించడం విశేషం. ఈ సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, భీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజీ స్థాపించినప్పటి నుండి ప్రతీ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు మా సంస్థ 20 మందికి పైగా ఐఐటిలలో, 30 మందికి పైగా నీట్‌లలో, 30 మందికి పైగా ఐఐటిలలో ప్రవేశం పొందేలా చేయగలిగింది. అదే విధంగా అనేక మంది విద్యార్థులు దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు సాధించారు. ఈ ఏడాది కూడా అదే విజయ పరంపర కొనసాగించాం మరియు భవిష్యత్తులోనూ ఇదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. చైర్‌పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయాలు కాలేజీ ఖ్యాతిని పెంచాయని, దీని వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందని అన్నారు. డైరెక్టర్ స్వాతి ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులతో పాటు వారికి మార్గదర్శనం చేసిన అధ్యాపకులను ప్రశంసించారు. క్రమశిక్షణ, పట్టుదల, మరియు పక్కా ప్రణాళికతో విద్యార్థులను విజయపథంలో



నడిపించేందుకు మన అధ్యాపకులు ఎంతో కష్టపడ్డారు. ప్రత్యేకించి, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ అధ్యాపకుల త్యాగం, శ్రమను అందరూ ప్రశంసిస్తున్నారు. వారంతా రోజూ అదనపు తరగతులు నిర్వహించి, ప్రతి ఒక్కరి ప్రగతిని గమనించి, అవసరమైన మార్గదర్శనం అందించారు. ఈ గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మరియు బోధనా బృందాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో, కాలేజీ ప్రధానోపాధ్యాయుడు హేమచందర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేత మరియు కాలేజీ ఉపప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# అధ్యాపకులు డా. శివప్రసాద్‌కు అశ్రునివాళి




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం మైక్రోబయాలజీ శాఖ అకడ మిక్ కన్సల్టెంట్ డా.బి వి.శివప్రసాద్ మృతి వైవియుకు తీరని లోటు అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. డా.బి వి.శివప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారని తెలుసుకొని ప్రొద్దుటూరు లోని అతని నివాసానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి, ప్రధాన ఆచార్యులు రఘునాథ రెడ్డి కులసచివులు ఆచార్య పి. పద్మ వెళ్లారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఈ క్రమంలో పాల్గొన్నారు. ముందుగా విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనం ముందు అధ్యాపకులు బోధన, బోధనేతర సిబ్బంది సమావేశమై డాక్టర్ శివప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 14 ఏళ్ల పాటు విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను కొనియాడారు. విశ్వవిద్యాలయం క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం కలిగిన అధ్యాపకుడిని కోల్పోయిందని వారన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తగిన సూచనను ఆచార్య వెంకటసుబ్బయ్య చేశారు. మైక్రోబయాలజీ శాఖ ఆచార్యులు విజయ రాఘవ ప్రసాద్, డాక్టర్ సుభోస్ చంద్ర, మైక్రో బయాలజీ శాఖ ఒక మంచి అధ్యాపకుడిని కోల్పోయింది అన్నారు. జర్నలిజం శాఖ అధ్యాపకుడు డాక్టర్ టి.సురేష్ బాబు, నాన్ టీచింగ్ స్టాఫ్ అయ్యవారయ్య మాట్లాడుతూ శివ ప్రసాద్ తో ఉన్న అనుబంధాన్ని వివరించారు అనంతరం సంతాప సూచకంగా మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. శివ ప్రసాద్ సంతాప సూచకంగా క్లాసులను రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన బోధ నేతల సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యుసి గోడౌన్‌లో బియ్యం పసుపు ఆహార నిల్వలును పునఃప్రారంభించాలి

కడప సిటీ మేజర్ న్యూస్ : ఏపీ సిడబ్ల్యుసి గోడౌన్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి.విజ్ఞప్తి చేశారు. మంగళవారం కడప నగరంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కడప జిల్లా కార్యాలయంలో సహాయ పౌర సమాచార అసిస్టెంట్ గ్రేడ్ వన్ అధికారి టీ.వాణి గారికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లిఈ సందర్భంగా సిడబ్ల్యూసి గోడౌన్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి. మాట్లాడుతూ.లి గత 40 సంవత్సరాలు నుండి కేంద్ర గిడ్డంగులు సంస్థ సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లో హమాలీలుగా పనిచేస్తూ కుటుంబాలు పోషిస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం వారు గిడ్డంగులను రిలయన్స్ సంస్థకు ఇచ్చినందుకు పౌరసరపర శాఖ వారు సదరు గిడ్డంగులలో బియ్యం ఆహార నిల్వలను నిలుపుదల చేసినందున 100 మంది హమాలీలకు పని లేకుండా జీవనోపాధి కోల్పోయింది అన్నారు. గత 40 సంవత్సరాలు పని చేసిన నందున వేరే పనికి పోలేక కుటుంబాన్ని పోషించలేకపోతున్నారన్నారు. సిడబ్ల్యుసి గోడౌన్ బియ్యం పసుపు ఆహార నిల్వలు చేసేందుకు ఇప్పుడు




ఖాళీగా ఉన్నటువంటి గోడౌన్లను వెంటనే స్వాధీనం చేసుకొవాలని సి డబ్ల్యూ సి గోడౌన్ హమాలీ వర్కర్స్ కు పని కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. లిఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి గోడౌన్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు జి.హనుమంతు, భూషణం, కె.రవి, సి. హనుమంతు. సహదేవుడు, జాన్ , చందు, వెంకటేష్, భాస్కర్, బాలు, సుబ్బారెడ్డి , మస్తాన్, వల్లి, రఘు, సుబ్బునర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.